
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
వరంగల్
ఉమ్మడి జిల్లా
గురువారం 25 ఏప్రిల్ 2024

నేటితో ఆఖరు..

- నామినేషన్ల దాఖలుకు ముగియనున్న గడువు
- రేపటి నుంచి పరిశీలన.. 29న ఉపసంహరణ ప్రక్రియ

9

బుధవారం ఉష్ణోగ్రత
గరిష్ఠం : 41.0°C
కనిష్ఠం : 24.0°C



మడికొండలో జరిగిన కాంగ్రెస్ జన జాతరకు హాజరైన జనం, అభివాదం చేస్తున్న రేవంత్‌రెడ్డి

వరంగల్‌కు వన్నె తెస్తా..

అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి

- అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ ఏర్పాటుకు కృషి
- చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ప్లాంట్
- ఓరుగల్లును ఉత్తర తెలంగాణ హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతాం..
- అంతర్జాతీయ ప్రమాణాలతో టెక్స్‌టైల్ పార్క్
- హైదరాబాద్ తరహాలో ఓఆర్ఆర్
- సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కడియం శ్రీహరి అనుభవాన్ని వాడుకుంటా..
- భారీ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు
- కేయూకు త్వరలో కొత్త వీసీ నియామకం
- వరంగల్‌పై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- మోదీ, కేసీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజం
- జనజాతర సభకు భారీగా తరలొచ్చిన జనం

వరంగల్ మహా నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మడికొండలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ తరహాలో జిల్లాను అభివృద్ధి చేస్తామంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాపై వరాల జల్లు కురిపించారు. ఎడ్యుకేషన్, హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. - ఆంధ్రజ్యోతి, హనుమకొండ

వివరాలు : 9లో..



మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి కడియం కావ్య



ఎస్.నందిత (ఎంపీసీ - 993)
సీహెచ్.తేజస్విని (బైపీసీ-992)
మేడిశెట్టి నాగహర్షిత (ఎంపీసీ ఫస్టియర్ - 468)

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయభేరి

వివరాలు : 6లో..

- అత్యున్నత ఫలితాలతో విద్యార్థుల ముందంజ

షైన్ జయకేతనం

- ఫస్ట్, సెకండియర్‌లో అత్యుత్తమ ఫలితాలు



సరయురెడ్డి (ఎంపీసీ-992)

శివాని విశ్వరూపం

- ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు



సౌజన్య-468 (ఎంపీసీ-ఫస్టియర్)

28న వరంగల్‌లో కేసీఆర్ రోడ్‌షో

- స్థలాలను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



హనుమకొండ పెట్రోల్ పంపు జంక్షన్ సమీపంలో స్థలాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హనుమకొండ కలెక్టరేట్, ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 28వ తేదీన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వరంగల్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు బుధవారం హనుమకొండ అంబేద్కర్ కూడలి, పెట్రోల్‌పంపు కూడలి, హనుమకొండ చౌరస్తాలో స్థలాలను పరిశీలించారు. కేసీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా రోడ్‌షో నిర్వహించనున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, మాజీ చైర్మన్‌లు నాగుర్ల వెంకటేశ్వర్లు, బొల్లం సంపత్ కుమార్, మెట్టు శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, మాజీ కార్పొరేటర్ చింతల యాదగిరి, తదితర బీఆర్ఎస్ జిల్లా నాయకులున్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

- బస్సును ఢీకొట్టిన బైక్
- నలుగురు యువకుల మృతి
- ఒకే బైక్‌పై నలుగురి ప్రయాణం
- వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఘటన

6

షైన్ విద్యార్థుల జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న మూగుల కుమార్ యాదవ్ తదితరులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో షైన్ జూనియర్ కళాశాలల విద్యార్థులు మరోసారి జయకేతనం ఎగురవేశారని షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగుల కుమార్‌యాదవ్ అన్నారు. షైన్ జూనియర్ కళాశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు పి.రాజేంద్రకుమార్, మూగుల రమ, జె.శ్రీనివాస్, ఐఐటీ కోఆర్డినేటర్లు మూగుల రమేష్ యాదవ్‌తో కలిసి కుమార్‌యాదవ్ అభినందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వినూత్న పద్ధతుల్లో విద్యాబోధన చేయడంతోనే ప్రతీ ఏడు ఇంటర్ ఫలితాల్లో షైన్ విద్యార్థులు వరుసగా జయకేతనాలు ఎగువేస్తున్నారన్నారు.

ఎంపీసీ ఫస్టియర్‌లో ఆర్.సంజయ్ 468, ఎం.సంజయ్ 467, జి.వికాస్ 467 మార్కులతో ఏడుగురు విద్యార్థులు 466 మార్కులు, 8మంది 465 మార్కులు సాధించారు. బైపీసీ ఫస్టియర్‌లో కె.సహస్ర 436, డి.ఇందు 436, వై.చందన 436, ఇ.సాహితి 436, బి.సాయినివేదిత 436 మార్కులు సాధించగా, ముగ్గురు విద్యార్థులు 434, ఇద్దరు 430 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో వి.సరయు 992, పి.వేద 987 మార్కులు సాధించగా, ముగ్గురు విద్యార్థులు 986 సాధించగా, బైపీసీలో టి.హేమప్రియ 991, బి.శ్రీపూజ 990 మార్కులు సాధించారు. అలాగే ఎంపీసీ సెకండియర్‌లో 25 మందికి పైగా 750 మార్కులు, బైపీసీలో 20 మందికి పైగా 960 మార్కులు, ఫస్టియర్ ఎంపీసీలో 45 మందికి పైగా 460కి పైగా మార్కులు సాధించారు. బైపీసీలో 15 మంది విద్యార్థులకు పైగా 430 మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ఎస్ఆర్ విజయభేరి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఎస్సార్ విద్యా సంస్థల విద్యార్థులు మరోమారు తిరుగులేని జయకేతనం ఎగురవేశారని ఆ విద్యా సంస్థల చైర్మన్ ఎ.వరదారెడ్డి అన్నారు. బుధవారం ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డిలతో కలిసి వరదారెడ్డి అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్ విభాగంలో మేడిశెట్టి నాగ హర్షిత, కందుకూరి అనూష, ఎం.శరణ్య, బి.రిత్విక్, కె.ప్రజ్వలితరెడ్డి, టి.తారకరాము, డి.మోనల్, పి.ఆశ్రిత, ఐ.రష్మిత, బి.శ్రీనిధి, కె.హాసిని, ఎస్.విశాల్, ఎం.సాయిప్రియ తదితరులు 468 మార్కులు సాధించారు.


పి. హన్సిక


కె.అనూష


సీహెచ్.వినయ్‌కుమార్

అలాగే బైపీసీలో చెన్న వినయ్‌కుమార్‌తోపాటు మరో ఇద్దరు 438 మార్కులు సాధించారు. ఎంఈసీలో ఇద్దరు విద్యార్థులు 495 మార్కులు సాధించగా, సీఈసీలో ముగ్గురు విద్యార్థులు 490కి పైగా మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో ఎస్.నందిత 993, జి.మణిదీప్‌రెడ్డి 992, జి. జగదీశ్వర్, కె.అనుదీప్, సీహెచ్. హన్సిక, పి.హన్సికలు 990 మార్కులు, ఎం. వైశాలి, ఎస్.వినూత్న, టి.ప్రభాస్, కె.సౌమ్య, జి.హర్షిత, ఎన్.వైష్ణవి, ఎస్.నమిత, పి.సాయివైష్ణవి తదితరులు 990 మార్కులు సాధించారు. బైపీసీలో వి.తేజస్విని 992, సీహెచ్.అక్షిత, సీహెచ్.తేజస్విని 990 మార్కులు సాధించారు.

తేజస్ జయభేరి


ఎస్.వర్షిత్


జి.నక్షత్ర


డి.రత్నకుమారి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో తేజస్ జూనియర్ కళాశాల విద్యార్థులు జయభేరి మోగించినట్లు ఆ కళాశాల డైరెక్టర్లు పి. అశోక్‌రెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, ఎస్.కవిత ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్ విభాగంలో ఎస్. వర్షిత్ 466, బి.శశాంక్ 465, పి.రక్షిత 465, బి.రాజేష్ 464, ఎస్.మనీషా 464 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో జి.నక్షత్ర 429, ఆర్.సిరివల్లి 426 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో డి.రత్నకుమారి 987, పి. అశ్రుత 986, ఇ.హేమ 982, కె.భవాని 982 మార్కులు సాధించారు.

శివాని విద్యార్థుల విశ్వరూపం


విద్యార్థులను అభినందిస్తున్న శివాని కళాశాల యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు విశ్వరూపం ప్రదర్శించినట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ టి.స్వామి అన్నారు. బుధవారం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఇంటర్ ఫలితాల్లో ప్రతీ ఏడాది శివాని విద్యార్థులు కళాశాల పేరును రాష్ట్ర వ్యాప్తం చేస్తున్నారని కొనియాడారు. అనంతరం ప్రిన్సిపాళ్లు జి.సురేందర్‌రెడ్డి, వి.చంద్రమోహన్, డైరెక్టర్లు టి.రాజు, ఎస్.రమేష్, ఎ. మురళీధర్, వి.సురేష్, ఎస్.సంతోష్‌రెడ్డితో కలిసి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో చీర్ల సాయిజ 468, మేడిశెట్టి యశస్వినీ 467, వేల్పుల అజయ్ 467, పూజారి జెమిని 467, కొత్తకొండ ఆకాంక్ష 467, గుగులోత్ తరుణ్ 467 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో మూడు సుష్మిత 436, గుండ హన్సిక 436, కడారి కౌశిక్ 435, ఆరే హసిని 435, హనుమకొండ శివాని 435, కుమ్మరికుంట్ల జ్యోతిర్మయి 435 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో పెసల చైతన్య 989, తిప్పారపు గణేష్ 989, రావుల నందిని 989, వెలుదండి హారిక 988, దాసరి శ్వేత 988 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కంకటి హారిక 981 మార్కులు సాధించగా, బక్క సింధుజ 980 మార్కులు సాధించారు.

రెజోనెన్స్ హవా


విద్యార్థులను అభినందిస్తున్న రెజోనెన్స్ యాజమాన్యం

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రెజోనెన్స్ విద్యార్థులు హవా కొనసాగించారు. చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, మహేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, రమ్య, గోపాల్ రావు విద్యార్థులను అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో బి. వెంకట్, టి. చందన, ఎం.కారుణ్య, వి.అన్వేష్, 468 మార్కులు సాధించారు. బైపీసీలో డి.త్రిలోచని, నిధాఫర్హీన్, 437 మార్కులు, బైపీసీ సెకండియర్‌లో కె. చంద్రహాసిని 992, ఎంపీసీలో జి. సంజయిని 989, ఎస్. కృష్ణచైతన్య 988 మార్కులు సాధించారు. వీరితో పాటు 180 మంది 460 మార్కులకు పైగా, 139 మంది 950కి పైగా మార్కులు సాధించారు.

ఇంటర్ ఫలితాల్లో ఏకశిల జయకేతనం


విద్యార్థులను అభినందిస్తున్న ఏకశిల కళాశాల చైర్మన్ తిరుపతిరెడ్డి తదితరులు

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఏకశిల విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్లు ఆ కళాశాల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్ ఎం.తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాళ్లు సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డితో కలిసి ఆయన అభినందించారు. ఫస్టియర్ ఎంపీసీ విభాగంలో జె.లక్షణ 467, జి. స్నేహ 467, జె.ప్రతీశ్వర్ 455, జి.వీరేష్ 466, సీహెచ్.మేఘన 465, ఎ.వర్షిని 465, ఎ.సాహిత్య 465 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వి.సంజన 436, కె.సాత్విక 436, కె.భవాని 435 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో సుమయాతస్వీర్ 485, వి.శ్రీనిత్య 480 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ విభాగంలో డి.వర్షిత 988, టి.శ్రీవర్ధిని 987 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో డి. సుమనశ్రీ 986, డి.పద్మరేఖ 986 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో ఎస్కే. హీన 986 మార్కులు సాధించారు.

విజయదుందుభి మోగించిన మోషన్ కళాశాల


అభినందన కార్యక్రమంలో మాట్లాడుతున్న వేణుగోపాల్

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రాజస్థాన్ కోట మోషన్ జూనియర్ కళాశాల రాష్ట్రస్థాయి మార్కులతో విజయదుందుభి మోగించిందని ఆ కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ హర్షం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులకు బుధవారం కళాశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ.. విజయానికి తోడ్పాటు అందించిన అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డైరెక్టర్ చిర్ర గణేష్ గౌడ్‌తో కలిసి విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్‌లో గుండవేని అశ్విత 467, కొడుపాక ప్రహర్శిత 467, జక్కుల ధమాన్ 467, రాచర్ల హాసిక 466, గుడి వంశీప్రియ 466, కందకట్ల సుకన్య 465, బూర్ల వర్షిణి 464, దంపేటి శ్రీనిహా 464, మర్రి హేమంత్‌కుమార్ 464, కొత్తపల్లి వర్షిణి 463, లింగాల మనస్విని 463, శామంతుల శ్రీనిధి 462, అమరగొండ రిషిత 462, బైరి శ్రీహర్షిత్ 462, ముత్తుజు నాయిని 460 మార్కులు సాధించారు. బైపీసీలో సాగుప్త మహావీర్ 436, బండి రేణుక 436, గంధ్ర షణ్ముఖశ్రీ 436, సోఫియా తబుస్సుమ్ 435, భూక్య హాశ్విక 433, బొమ్మ రిషిత 433, బొమ్మకంటి నిహారిక 432 మార్కులు సాధించారు.

మెరిసిన సువిధ్య విద్యార్థులు


పి.శృతి


కె.హారిణి

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో సువిధ్య జూనియర్ కళాశాల విద్యార్థులు ఫలితాల్లో మెరిశారు. ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మంచిమార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కె.శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు ఎ.జితేందర్‌రెడ్డి, ఎస్.వెంకటిరెడ్డితో పాటు అధ్యాపక బృందం అభినందించారు. ఎంపీసీ సెకండ్ ఇయర్‌లో పి.శృతి 987 మార్కులు సాధించగా, కె.హరిణి 985 మార్కులు సాధించారు. ఎంసీపీ ఫస్ట్ ఇయర్‌లో పి.దేవిశ్రీ 465, ఎం.సిరిచందన 465, ఎస్.తేజియా బ్లేస్టీ 645, రోషిణి 462 మార్కులు సాధించారు. అలాగే బైపీసీ సెకండ్ ఇయర్‌లో పి. నిఖిల 976, బి.అమూల్య 973, ఫస్టియర్‌లో తాంజియా యాస్మీన్ 423 మార్కులు సాధించారు.

రామప్ప కళాశాల విజయకేతనం



వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో రామప్ప జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఫస్టియర్ బైపీసీలో జి. సాత్విక 435, ఎం. మనోజ్ఞ 429, ఎ.మిన్ను 429, ఎంపీసీలో బి.అక్షరశ్రీ 463, బి.స్నేహ 460 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో బి.రిషిక 985 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కరుణాకర్‌గౌడ్, తేజస్వీ, రామప్ప అకాడమీ చైర్మన్ చంద్రమోహన్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

కృష్ణవేణి ప్రభంజనం


విద్యార్థులను అబినందిస్తున్న కళాశాల డైరెక్టర్ యార్లగడ్డ వెంకట్వేరరావు

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఖమ్మం నగరంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాల విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారని కళాశాల యాజమాన్యం తెలిపింది. ఇంటర్‌ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో వీ హాసిని - 992/1000 వైష్ణవి - 992, నాగ చైతన్య 988, చాతుర్య 986 చందాన ప్రియ - 986, షణ్ముఖ నంద ఆదిత్య 986, శామ్ శ్రీసిర్ 984 రామ్ తేజ - 984, సంతోష్ కుమార్ 984 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీలో 1000 మార్కులకు సాయి కిరణ్ 989, సాద్విక్ 988, పూజిత 987, ఆయేషా తారసుమ్ 987, హరిప్రియ 983, జీషిత దేవి - 982, ఉమా శ్రీ - 981 మార్కులు సాధించా రు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు కే హాసిని 468 వివేక్ 467, వార్షిత 467, భరత్ 467, 466, సాదించిన విద్యార్థులు తరుణ్, యశస్వీ, సంతోష్ రెడ్డి - రేవంత్ సాయి సంజన నిఖిల్, స్ఫూర్తిలు 466 మార్కులు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను జ్యోత్స్న 438, 438 సిరి, 438, మహాలక్ష్మి 437, క్షీరజ, కె నవ్య, ఎ రోహిత్‌లు 436, స్వపరిక 434 సాధించి కళాశాల ప్రతిష్టను ఇనుమడించారని తెలిపారు.

కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల సమష్టి కృషితోనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగామని కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్లు మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకాడమిక్ ఇన్‌చార్జ్ ఏలూరి వంశీ కృష్ణ, నిరంజన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. కళాశాలలో జరిగిన విజయోత్సవ వేడుకలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

ఆల్ఫోర్స్ కళాశాల హవా

వరంగల్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24: ఇంటర్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల హవా కొనసాగింది. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో టి.శృతి 468, సీహెచ్. శ్రీహిత 468, ఎ.శశిప్రీతం 468, కె.రుత్విక్ 468, కె.స్వజల్ 468, యం.శ్రీవర్ష 468, ప్రియామృతి 468, కె.వర్షిణి, ప్రసన్న, రుత్విక, లక్ష్మీప్రసన్న, అభిలాష్‌లకు 468 మార్కులు రాగా 65 మంది 467, 117 మంది 466 మార్కులు సాధించారు. బైపీసీలో బి.నీలిమ 438 మార్కులు, 8 మంది 437, 25 మంది 436 మార్కులు సాధించారు. ఎంపీసీ సెకండియర్‌లో కె.కార్తిక్‌బాబు, టి.సాహిత్య 993 మార్కులు సాధించగా మరో 10 మంది 990 మార్కులకు పైగా, 20 మంది 990 మార్కులు సాధించారు. బైపీసీలో నిఖిల్, అమిత, శ్రీనిధిలు 990 మార్కులు సాధించారు.

వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదు

గూడూరు, ఏప్రిల్ 24 : వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదని మహబూబాబాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అంబరీష అన్నారు. అయోధ్యపురం పీహెచ్‌సీ పరిధిలోని మర్రిమిట్ట, భూపతిపేట సబ్‌సెంటర్లలో బుధవారం వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్ పట్ల పిల్లల తల్లి దండ్రులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అనంతరం వ్యాక్సినేషన్ యొక్క ఆవిష్కృతాన్ని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, శ్రీనివాస్, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీ వాహనాలకు నిర్వహణ భారం

కిస్తీలు చెల్లించేందుకు కార్యదర్శుల సతమతం

» నిధులు లేక కొన్ని నెలలుగా పెండింగ్ » సీజ్ చేస్తామని బ్యాంకు అధికారుల ఒత్తిడి

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 24: గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుధ్య నిర్వహణలో భాగంగా కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, ఆటో ట్రాలీల నిర్వహణ భారంగా మారింది. వాటి నెలవారి కిస్తీలు చెల్లించేందుకు కార్యదర్శులు సతమతమవుతున్నారు. డబ్బులు లేక నానాయాతన పడుతున్నారు.

కొత్త చట్టం మేరకు..

1994లో తీసుకొచ్చిన పంచాయతీరాజ్ చట్టంలో బాధ్యతలు, విధులు సరిగ్గా లేవని, అసంపూర్తిగా ఉందని దానిని గత ప్రభుత్వం రద్దు చేసి 2018లో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని అమలులోకి తీసుకొచ్చింది. కొత్త చట్టంలో 'మన ఊరు- మన ప్రణాళిక'లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామ పంచాయతీలో నర్సరీ ఏర్పాటు, మొక్కల పరిరక్షణ, డంపింగ్ యార్డు, సిగ్రిగేషన్ షెడ్ ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. తడి, పొడి చెత్తను ఇంటింటి నుంచి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లు, ఆటోట్రాలీలను గ్రామ పంచాయతీలకు వచ్చే గ్రాంటులో నుంచి సమకూర్చుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. సరిపడా గ్రాంటు లేని గ్రామ పంచాయతీలు వాయిదాల పద్ధతిలో చెల్లించేవిధంగా వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది.

రెగ్యులర్ డ్రైవర్లు లేరు..

వాహనాల కొనుగోలుకు ఉత్తర్వులు ఇచ్చారు కానీ.. డ్రైవర్ల నియామకంపై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. దీంతో మల్టీపర్పస్ వర్కర్స్‌లోనే ఎవరో ఒకరు వాహనాలను డ్రైవింగ్ చేస్తూ నెట్టుకొస్తున్నారు. దీంతో అర్హతలు లేని డ్రైవర్లతో కార్యదర్శులకు తిప్పలు తప్పడం లేదు. డ్రైవింగ్ నైపుణ్యత లేని వారితో వాహనాలు మరమ్మతులకు గురికావడమో కాకుండా ప్రమాదాలకు గురై పోలీసు కేసుల వరకు వెళ్లిన సందర్భాలున్నాయి. ఈ క్రమంలో కార్యదర్శులను బాధ్యులు చేస్తూ పోలీసులు జరిమానాలు విధిస్తున్నారు. ఉన్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఇప్పించాలనుకుంటే మల్టీపర్పస్ వర్కర్స్‌లో కావాల్సిన విద్యార్హతలు లేవు. విధి లేక లైసెన్స్ లేని వారితోనే వాహనాలను నడిపిస్తూ చెత్త సేకరణ చేస్తున్నారు. దీనివల్ల వాహనం తొందర్లోనే మరమ్మతులకు గురికావాల్సి వస్తోంది.

డీజిల్ భారం

స్టేట్ ఫైనాన్స్ నిధులు కట్‌చేయడంతో ప్రతీ అవసరానికి గ్రామంలో పన్నుల రూపంలో వచ్చే డబ్బులతో పాటు సెంట్రల్ ఫైనాన్స్ ద్వారా వచ్చే నిధులే శరణ్యమయ్యాయి. ఆ నిధులు గ్రామపంచాయతీలోని కరెంట్ బిల్లు, మోటర్ రిపేర్ బిల్లు, మల్టీపర్పస్ వర్కర్ల వేతనాలకే సరిగ్గా సరిపోవడం లేదు. పైగా నెలకొకసారి వచ్చే సెంట్రల్ ఫైనాన్స్ నిధులు ఇప్పుడు మూణ్నెళ్లకో సారి విడుదల చేస్తున్నారు. దీంతో చెత్త సేకరణ కోసం తిరిగే వాహనాల్లో డీజిల్ పోయాలంటే అదనపు భారమవుతోందని కార్యదర్శులు పేర్కొంటున్నారు. దీంతో రెండు మూడు రోజులకోసారి వాహనాలను బయటికి తీస్తుండటంతో ఇళ్లలలో చెత్త పేరుకుపోతోంది. మేజర్ గ్రామ పంచాయతీల్లో రెండు.. అంతకన్నా ఎక్కువ ట్రాక్టర్లు ఉంటేనే చెత్త సేకరణ సాధ్యమవుతుంది. అలాంటి గ్రామ పంచాయతీలో సైతం ఒక్క ట్రాక్టరే ఉండటంతో రెండు మూడు రోజులకోసారి చెత్త సేకరణ జరుగుతోంది.

కొన్ని నెలలుగా పెండింగ్

2019 సంవత్సరంలో చెత్త సేకరణ కోసం ట్రాక్టర్లు, ఆటో ట్రాలీలు కొనుగోలు చేశారు. వాహనానికి అయ్యే ఖర్చులో 20శాతం చెల్లించి, మిగతా డబ్బులు ప్రతీ నెలా వాయిదాల పద్ధతిలో చెల్లించేలా సర్పంచ్, కార్యదర్శులు ఒప్పందం చేసుకొని వాహనాలను దిగుమతి చేసుకున్నారు. ట్రాక్టర్‌కు నెలకు సుమారు రూ.15,000, ఆటో ట్రాలీకి సుమారు రూ.6000 కిస్తీ చెల్లించేలా ఐదేళ్లకాలం వ్యవధికి అంగీకారం కుదుర్చుకున్నారు. అప్పటి నుంచి సవ్యంగానే చెల్లించుకుంటూ వస్తున్నా కొన్ని నెలలుగా వాయిదాలు చెల్లించడానికి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో సెంట్రల్ ఫైనాన్స్‌తో పాటు స్టేట్ ఫైనాన్స్ నిధులు, పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతో సులువుగా చెల్లించగా, ప్రస్తుతం స్టేట్ ఫైనాన్స్ నిధులు కట్ కావడం, నెలకొకసారి వచ్చే సెంట్రల్ ఫైనాన్స్ నిధులు మూడు నెలలకోసారి రావడం, గ్రామ పంచాయతీల్లో ఖర్చులు పెరగడంతో కిస్తీలు చెల్లించడం తలకు మించిన భారమైంది. పైగా వాహనాల నిర్వహణకు నెలకు సుమారు రూ.15,000 వరకు ఖర్చు కావడం కిస్తీ చెల్లించడం అదనం భారమవుతోంది. దీంతో వాహనాలను సీజ్‌చేస్తామని బ్యాంకు అధికారులు కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారు.



వాహనాలు

హనుమకొండ జిల్లాలో మేజర్, మైనరు కలిపి 208 గ్రామ పంచాయతీలున్నాయి. 1000 జనాభా దాటిన ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్, వెయ్యిలోపు ఉన్న పంచాయతీకి ఆటో ట్రాలీ తీసుకోవాలని నిర్ణయించారు. ఈ లెక్కన జిల్లాలో 130 ట్రాక్టర్లు, 78 ఆటో ట్రాలీలు తీసుకున్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

» బస్సును ఢీకొట్టిన బైక్
» నలుగురు యువకుల మృతి
» ఒకే బైక్‌పై నలుగురి ప్రయాణం
» వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో ఘటన


వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో బస్సును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

వర్ధన్నపేట రూరల్, ఏప్రిల్ 24 : బస్సును ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో నలుగురు యువకులు మృతి చెందారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామ శివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. వర్ధన్నపేట ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలిలా వున్నాయి. పగడాల ట్రావెల్స్‌కు చెందిన ఓ ప్రైవేటు బస్సు వర్ధన్నపేట నుంచి వరంగల్ వైపు వెళ్తోంది. వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు ద్విచక్ర వాహనంపై నలుగురు యువకులు వస్తున్నారు. ఈ క్రమంలో ఇల్లంద గ్రామ శివారులోని ఆకేరు వాగు బ్రిడ్జి సమీపంలో ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. దీంతో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుడు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో కన్నుమూశాడు. మృతుల్లో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన మల్లెపాక సిద్దు(18), పొన్నాల రనిల్‌కుమార్(19), కాశిమర్ల వరుణ్‌తేజ్(18) కాగా, మరొకరు వర్ధన్నపేటకు చెందిన పొన్నం గణేష్(18)లుగా పోలీసులు గుర్తించారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను వర్ధన్నపేటలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, సీఐ సూర్యప్రకాష్, ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.


మృతి చెందిన మల్లెపాక సిద్ధు | కాశిమర్ల వరుణ్ తేజ


మృతి చెందిన పొన్నం గణేష్ | పొన్నాల రనిల్ కుమార్



ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా



మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఏప్రిల్ 24 : ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాల సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో బాలికలు సత్తాచాటారు. బుధవారం విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి వెంకటేశం హైదరాబాద్ విడుదల చేసిన ఫలితాల్లో తెలంగాణలో మహబూబాబాద్ జిల్లా 17వ స్థానంలో నిలిచింది. గతంలో కంటేకాస్త ఉత్తీర్ణతలో మెరుగుపడింది.

2016లో మహబూబాబాద్ జిల్లాగా ఆవిర్భవించిన నాటి నుంచి ఇంటర్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతంలో అన్ని జిల్లాల కన్నా వెనుకబడి వస్తోంది. కాగా, జిల్లాలోని గార్ల మండలం బుద్దారానికి చెందిన పల్లెబోయిన ప్రణీత ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 470/468 మార్కులతో రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించడం విశేషం. కేసముద్రం స్టేషన్‌కు చెందిన రుద్రశ్రీనిత్య ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470/467 మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో తృతీయ ర్యాంక్ సాధించారు.

మెరుగుపడిన ఫలితాలు..

2023-24విద్యాసంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ర్యాంకును పరిశీలిస్తే ప్రథమ సంవత్సరంలో 22వ స్థానం, ద్వితీయ సంవత్సరంలో 18వ స్థానంలో జిల్లా నిలిచింది. గత ఏడాది ఫలితాలతో పోల్చుకుంటే ఈ విద్యా సంవత్సరం ఒక అడుగు ముందుకేసి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో కొంత మెరుగుపడి ప్రథమ సంవత్సరంలో 55.72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 65.14 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 17వ స్థానంలో నిలిచింది.

మానుకోట జిల్లాగా ఆవిర్భవించిన నాటి నుంచి ఇంటర్ ఫలితాలు (ఉత్తీర్ణత శాతం) ఇలా..

సంవత్సరం	బాలురు	బాలికలు	మొత్తం
2017-18	62.2	70.1	66.6
2018-19	66.9	74.1	70.9
2019-20	83.5	88.7	86.4
2020-21	100	100	100
2021-22	45.26	65.54	55.74
2022-23	49.05	67.76	59.05
2023-24	52.94	75.56	65.14

ప్రత్యేక దృష్టిసారించాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు..

మహబూబాబాద్ జిల్లా విద్యాపరంగా బలోపేతం కావాలంటే అన్ని ప్రభుత్వ కళాశాలల్లో వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, కెరియర్ కౌన్సిలింగ్ సెంటర్లతో విద్యార్థులను ఎప్పటికప్పుడు భవిష్యత్ ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై చైతన్యం తీసుకురావాలన్న అభిప్రాయం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వ్యక్తమవుతోంది. ఏది ఏమైనప్పటికి గిరిజన జిల్లా మానుకోటలో విద్యాభ్యున్నతిపై పాలకులు, ఉన్నత స్థాయి అధికారులు దృష్టిసారిస్తేనే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ప్రథమ సంవత్సరంలో 55.72 శాతం.. ద్వితీయ సంవత్సరంలో 65.72..




ఇంటర్ ఎంపీసీ ప్రథమసంవత్సరం రాష్ట్రస్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన పల్లెబోయిన ప్రణీత, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థి శ్రీనిత్యతో తల్లిదండ్రులు

- ఉత్తీర్ణతలో మెరుగుపడిన మానుకోట
- రాష్ట్రవ్యాప్తంగా 17వ స్థానంలో జిల్లా
- స్టేట్ ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులు

ప్రథమ సంవత్సరంలో..

ప్రథమ సంవత్సరం జనరల్ విభాగంలో బాలురు 1,452 మంది పరీక్షలకు హాజరు కాగా 608 మంది (41.87శాతం), బాలికల విభాగంలో 1,877 మంది హాజరు కాగా, 1,247 మంది (66.44 శాతం) ఉత్తీర్ణత సాధించారు. వెరసి 3,369 మంది పరీక్షలకు హాజరు కాగా, 1,855 మంది (55.72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. బాలుర కంటే బాలికలదే పైచేయిగా నిలిచారు. ఒకేషనల్ విభాగంలో ప్రథమసంవత్సరంలో 544 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా 117 మంది (21.51 శాతం) 687 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా, 448 మంది (65.21 శాతం) వెరసి 1,231 మందికి 565 మంది (45.9 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

ద్వితీయ సంవత్సరంలో..

ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 1,498 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా 793 మంది (52.94 శాతం), 1,784 మందిబాలికలు హాజరు కాగా 1300 మంది (72.82 శాతం) వెరసి 3253 మందికి గాను 2119 మంది (65.14 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో బాలురు 473 మందికి గాను 147 మంది (31.08 శాతం), 628 మందికి గాను 475 మంది (75.64 శాతం) వెరిసి 1,101కి గాను 622 మంది (56.49 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం జనరల్ ప్రైవేట్ బాలుర విభాగంలో 288 మందికి గాను 80 మంది (27.78 శాతం), బాలికల విభాగంలో 146కు గాను 49 మంది (33.56 శాతం) ఉత్తీర్ణత సాధించగా వెరసి 434 మందికి గాను 129 మంది(29.72 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ బాలుర విభాగంలో 104 మందికి గాను 24 మంది (23.08 శాతం), బాలికల విభాగంలో 27 మందికి గాను 18 మంది (66.67 శాతం), వెరసి 131 మందికి గాను 42 మంది (32.06 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

ప్రధానంగా గ్రామీణ గిరిజన విద్యార్థులు అధికంగా ఉన్న మహబూబాబాద్ ప్రాంతం ఇప్పుడిప్పుడే విద్యారంగంలో పురోగతి సాధిస్తోంది. దశాబ్దాలుగా విద్యా అవసరాలు పెరుగకపోవడం, అక్షరాస్యత శాతం తక్కువగా ఉండటం, ఇతరత్రా కారణాలతో వెనుకబాటుకు గురైన మానుకోట జిల్లా ఇప్పుడిప్పుడే విద్యారంగంలోముందుకుసాగుతోందని, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విద్యావేత్తలు భావిస్తున్నారు.

కార్పొరేట్ స్థాయిలో విద్యలేదన్న భావన...

మహబూబాబాద్ ప్రాంత జూనియర్ కళాశాలలు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించలేకపోతున్నాయనే భావన ప్రజల్లో నాటుకుపోయి ఉంది. విద్యపై ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు తమ పిల్లలను కార్పొరేట్ కళాశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపడం వల్ల అక్కడికెళ్లిన విద్యార్థులు ర్యాంకులు సాధిస్తుంటే.. ఈ ప్రాంతంలో చదివిన విద్యార్థులు పాస్ మార్కులతో ఉత్తీర్ణులవుతున్నారు. అంతేకాకుండా కొన్ని ప్రైవేట్, సర్కార్ గురుకుల కళాశాలల్లో మినహా అన్ని కళాశాలల్లో ఆంగ్లమాధ్యమ బోధన లేకపోవడం, చదవాలనే తపన ఉన్నవారికి ఆర్థిక స్థోమతలేకపోవడం కూడ మరో కారణంగా చెబుతున్నారు. ఆర్థిక కారణాలతో సతమతమయ్యే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలు లేక నిత్యం ఇంటి నుంచి కళాశాలకు వెళ్లి తిరిగి ఇళ్లు చేరేలోపు బయటప్రపంచంలో పరిచయాలు, అలవాట్లు విద్యపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేకపోవడానికి కారణాలుగా ఇంకొందరు పేర్కొంటున్నారు.

ఫెయిలయ్యామని.. ప్రాణం తీసుకున్నారు

- జిల్లాలో ఇద్దరు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్య
- ఉరేసుకుని ఒకరు, బావిలో దూకి మరొకరు బలవన్మరణం
- చిల్కోడు, రెడ్యాల గ్రామాల్లో విషాదం



చిప్ప భార్గవి (ఫైల్)



నేతి అశ్విని (ఫైల్)

డోర్నకల్/మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : ఇంటర్‌లో ఫెయిలయ్యామని మనస్తాపానికి గురైన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు జిల్లాలో బుధవారం జరిగాయి. ఈ రెండు వేర్వేరు ఘటనలతో ఆయా గ్రామాల్లో విషాదచాయలు అలముకోగా.. కుటుంబసభ్యులు, వారి స్నేహితులు శోక సంద్రంలో మునిగిపోయారు. ఈ ఘటనలకు సంబంధించిన వివరాలివీ.. డోర్నకల్ మండలంలోని చిల్కోడు గ్రామానికి చెందిన చిప్ప గణేష్, స్వాతి దంపతుల కుమార్తె భార్గవి (17) వరంగల్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీ చదివింది. బుధవారం ఫలితాలు ప్రకటించగా.. ఫెయిల్‌కావడంతో మనస్తాపానికి గురైన భార్గవి ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆ తర్వాత బయట నుంచి ఇంటికి వచ్చిన తల్లి స్వాతి ఫ్యానుకు వేలాడుతున్న కుమార్తెను చూసి కేకలు వేయడంతో చుట్టుపక్కల వారువచ్చి కిందకు దించారు. అప్పటికే భార్గవి మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. భార్గవి తల్లిస్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. ఇక మహబూబాబాద్ మండలం రెడ్యాలకు చెందిన నేతి యాకయ్య, యాకమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. చిన్న కుమార్తె అశ్విని (17) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్‌లో సీఈసీ ప్రథమ సంవత్సర పూర్తిచేసింది. బుధవారం ప్రకటించిన ఫలితాల్లో కామర్స్ సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురైన అశ్విని తమ సొంత వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. అయితే కూతురు బయటకు వెళ్లిందనుకున్న తల్లిదండ్రులు సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో స్నేహితుల ఇళ్లవద్ద ఆరా తీశారు. ఈ క్రమంలో అశ్విని పొలం వద్దకు వెళ్తున్నాని తమతో చెప్పిందని ఆమె స్నేహితులు చెప్పడంతో అక్కడికి వెళ్లివెతకగా వ్యవసాయ బావిలో విగతజీవిగా కన్పించింది. దీంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. అయితే ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని మానుకోట రూరల్ ఎస్ఐ దీపికారెడ్డి తెలిపారు.

మార్కెట్ గేటుకు తాళం వేసిన రైతులు



మానుకోటలో మార్కెట్ గేటుకు తాళంవేసి నిరసన తెలుపుతున్నరైతులు

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఏప్రిల్24 : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో సరుకులకు కాంటాలు కావడంలేదని ఆరోపిస్తూ.. కొందరు రైతులు మెయిన్ గేటుకు తాళం వేసి, నిరసన వ్యక్తం చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. కాంటాలు ఎందుకు నిర్వహించడం లేదని, తాము మార్కెట్‌కు వచ్చి రెండ్రోజులవుతున్నా పట్టించుకునే నాథుడేలేడని మార్కెట్ అధికారులతో వాగ్వావాదానికి దిగారు. అయితే వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం భారీగా ధాన్యం, మొక్కజొన్నలు, మిర్చి రాబడులు కొనసాగాయి. మంగళవారం రాత్రి వరకు సగం బస్తాలకే కాంటాలు కాగా, మిగతా సగం మిగిలిపోయాయి. బుధవారం మార్కెట్‌ను బంద్ పెట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మిగిలిన సరుకులకు కాంటాలు పెట్టిన కార్మికులు, మధ్యాహ్నం పెళ్లి ఉందని తూకం వేయడం బంద్ చేసి వెళ్లిపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎంతకు కార్మికులు రాకపోవడంతో రైతులు ఏకమై ఆందోళన నిర్వహించి, మార్కెట్ గేటుకు తాళం వేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

- హాజరు కానున్న తన్నీర్ హరీష్‌రావు
- తొర్రూరులో స్థల పరిశీలన చేసిన మాజీమంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, ఏప్రిల్ 24 : వరంగల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. తొర్రూరులో స్థల పరిశీలన చేసి, క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్ గెలుపు కోరుతూ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని గురువారం సాయంత్రం 5 గంటలకు పట్టణ శివారులో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సుమారు 5వేల మందితో నిర్వహించే ఈ కార్యక్రమానికి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీర్ హరీష్‌రావుతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు, ముఖ్యనాయకులు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ హాజరవుతారని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ సోమేశ్వర్‌రావు, ఎం.శ్రీనివాస్, సీతారాములు, ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వద్ద రూ.1.60లక్షల స్వాధీనం



ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద పట్టుకున్న నగదును చూపుతున్న పోలీసులు

డోర్నకల్, ఏప్రిల్ 24 : మండలంలోని ముల్కలపల్లి వద్ద జాతీయ రహదారి 365/ఏపై పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టు వద్ద బుధవారం ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.1,60,500 నగదును స్వాధీనం చేసుకున్నట్లు డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం. జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. సీరోలు మండలం అందనాలపాడు సీత్లాతండాకు చెందిన తేజావత్ బుచ్చా వద్ద నుంచి ఎలాంటి రసీదులు, పత్రాలులేని రూ.1.10 లక్షలు, నగదు, బయ్యారం మండలం ఇర్సులాపురంకు చెందిన వద్దూరి సారయ్య వద్ద నుంచి ఎలాంటి రసీదులు, పత్రాలు లేని రూ.50,500 నగదును స్వాధీనం చేసుకుని నగదును సీజ్ చేసినట్లు సీఐ వెల్లడించారు.

వడగాల్పులతో జర జాగ్రత్త

జిల్లాకు ఎల్లో అలర్ట్

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఏప్రిల్ 24 : జిల్లాలో ఎండలు మండుతున్నాయి. 40-45 డిగ్రీల స్థాయిలో గత కొద్దిరోజుల నుంచి ఉష్ణోగ్రతలు తీవ్రస్థాయిలో నిప్పులు కురిపిస్తుండడంతో జిల్లా ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ నేపథ్యంలో తీవ్రఎండలతో పాటు తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని, గురు, శుక్రవారాల్లో వడగాల్పుల తీవ్రత అత్యధికంగా ఉంటుందని, ఈ రెండ్రోజులు జిల్లాకు ఎల్లో అలర్ట్‌ను హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. శనివారం మాత్రం ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. అంతేకాకుండా ఉరుములు, మెరుపులతో కూడిన ఓ తెలికపాటి వర్షాల నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని ఈ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వడగాల్పుల నుంచి జరజాగ్రత్త ఉండాల్సిన అవసరం ఉంది.

బీఆర్ఎస్, బీజేపీకి బుద్ధి చెప్పండి

- స్వార్థం కోసం పార్టీలు మారిన వారిని ఓడించండి
- కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్



వీరభవన్‌లో అభివాదం చేస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, సీపీఐ నాయకులు

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : ప్రజాసమస్యలను పరిష్కరించని బీజేపీ, బీఆర్ఎస్‌లకు పార్లమెంట్ ఎన్నికల్లో తగినబుద్ధి చెప్పాలని కేంద్ర మాజీమంత్రి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లోని వీరభవన్‌లో బుధవారం సీపీఐ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్నవని ధర్మం వైపుఉన్న కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని విజ్ఞప్తి చేశారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాడుపడింది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. ఉపాధిహామీ చట్టాన్ని యూపీఏ ప్రభుత్వం తీసుకువస్తే, కూలీలకు 100 రోజుల పనిదినాన్ని బీజేపీ ప్రభుత్వం తగ్గించిందని విమర్శించారు. రైతులకు ఏకకాలంలో రూ.85 వేలకోట్ల రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పదేళ్ల పాలించిన బీఆర్ఎస్ తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిందని, కేంద్రంలోని బీజేపీ మత విద్వేషాలను రెచ్చగొట్టిందని విమర్శించారు. స్వార్థప్రయోజనాల కోసం పార్టీలను వీడి ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిని ఓడించాలని విజ్ఞప్తి చేశారు.

బలరాంనాయక్ గెలుపు కోసం కృషి : సీపీఐ నేత శ్రీనివాసరావు

పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ ఎంపీ అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్న బీజేపీకి ఈసారి ఓటమి తప్పదన్నారు. ఓటమి భయంతో ప్రధాని మోదీ తనస్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. మానుకోటలో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్ గెలుపు కోసం సీపీఐ శ్రేణులు అహర్నిశలు కృషి చేస్తారని ఆయన గెలుపు దాదాపు ఖాయమైపోయిందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి, సహాయ కార్యదర్శులు బి.అజయ్‌సారధిరెడ్డి, నల్లు సుధాకర్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగుకుమార్, పాండురంగాచారి, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, వెంకన్న, నాగేశ్వర్‌రావు, శ్రావణ్ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్‌ను గెలిపించాలి

- మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలిచే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. మానుకోట పట్టణంలో బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టిన వందరోజుల్లోనే ఐదింటిని అమలు చేశారని చెప్పారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణను ఆర్థికంగా దివాళ తీయించారని విమర్శించారు. ప్రజాధనాన్ని దోచుకున్న మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి బుద్ధి చెప్పిన విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించాలన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, మైనార్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్ అహ్మద్, ఎల్ధండి వెంకట్‌రెడ్డి, బోడ రవినాయక్, భూక్య శ్రీను, ఎడ్ల రమేష్, నీరుటి సురేష్, బోనగిరి గిరిధర్‌గుప్తా, సిరిపురం వీరన్న, విజయలక్ష్మి, నాళ్ల లక్ష్మీనర్సింహారావు, రాజు, రాందాసు పాల్గొన్నారు.

పారాణి ఆరకముందే పరలోకాలకు..

- పెళ్లైన మరుసటి రోజే రోడ్డు ప్రమాదం
- దైవ దర్శనానికి వెళ్లివస్తుండగా ఘటన
- చికిత్స పొందుతూ వధువు మృతి
- భర్త, అత్తకు తీవ్ర గాయాలు



స్వాతి (ఫైల్)

నర్మెట (జనగామ జిల్లా), ఏప్రిల్ 24 : పెళ్లి పందిరి తీయనేలేదు.. నుదుట తిలకం తొలగనేలేదు.. జిలకర బెల్లం పోనేలుదు.. కాళ్ల పారణి ఆరనేలేదు.. అంతలోనే ఆనవ వధువు కలలు కల్లలయ్యాయి. అందరూ సంతోషంగా ఉండాలని, అందుకు ఆ దేవుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ భర్త, అత్తమామలతో కలిసి సంతోషంగా దైవ దర్శనానికి వెళ్లిన ఆమె ఆనందాన్ని విధిచూసి ఓర్వలేకపోయింది. ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాదానికి గురిచేసింది. ఈ ఘటనలో వధువు శాశ్వతంగా కన్నుమూసింది. జనగామ జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటనకు సంబంధించి గ్రామస్థులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నర్మెట మండలం వెల్దండ గ్రామానికి చెందిన గూటం యాదగిరి కుమార్తె స్వాతి (23)కి హనుమకొండ గోపాల్‌పూర్‌కు చెందిన దామెర సురేందర్‌కౌసల్యల కుమారుడు తిలక్‌కు ఈనెల 21న ఆదివారం జనగామలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా వివాహం జరిపించారు. అనంతరం సోమవారం దైవ దర్శనం చేసుకొని మంగళవారం రిసెప్షన్ పెట్టుకుందామని నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం దైవ దర్శనం కోసం భర్త తిలక్, అత్తమామలు సురేందర్ కౌసల్య, స్వాతికి తోడుగా వెళ్లిన విద్య మొత్తం ఐదుగురు కారులో వేములవాడకు వెళ్లి దైవ దర్శనం చేసుకున్నారు. తమ నూతన జీవితం బాగుండాలని మొక్కుకున్నారు. దర్శనం పూర్తి చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో కరీంనగర్ సమీపంలో వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. దీంతో స్వాతి తలకు తీవ్ర గాయాలు కాగా భర్త తిలక్, అత్త కౌస్యలకు కాళ్లు చేతులు విరిగాయి. మిగతా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ స్వాతి బుధవారం మృతి చెందింది. వరుడి ఇంటివద్ద రిసెప్షన్ కూడా జరగకముందే వధువు కన్నుమూయడంతో ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

ఎక్సైజ్‌శాఖ విస్తృత దాడులు

తొర్రూరు, ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాలతో పాటు పట్టణాల్లో అక్రమంగా బెల్లం నిల్వలుచేసి గుడుంబా తయారు చేస్తున్నారనే నేపథ్యంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తొర్రూరు ఎక్సైజ్ పరిధిలోని 7 మండలాల్లో గల తండాలు, గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు మాట్లాడారు. స్టేషన్ పరిధిలోని 15 తండాలు, 24 గ్రామాల్లో దాడులు చేయగా 140 లీటర్ల నాటుసారా, 500 కేజీలబెల్లం స్వాధీనం చేసుకుని 10,200 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశామన్నారు. కొందరు ఆంధ్రాతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా బెల్లం, పటిక రవాణా చేస్తున్నారని, వారిపై కేసులు నమోదు చేసినా తిరిగి అదే వృత్తిని ఎంచుకుని యువతను పెడదారిన పెడుతున్నారని, వారిపై పీడీ యాక్టులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన మార్చి 16వ తేదీ నుంచి నేటి వరకు స్టేషన్ పరిధిలో 150 కేసులు నమోదు చేసి 128 మందిని ఆయా మండలాల తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేశామన్నారు. 1150 లీటర్ల నాటుసారా, 35వేల లీటర్ల బెల్లం పానకం, 22 క్వింటాల బెల్లం, 2 క్వింటాల 10 కేజీల పటిక, 543 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామన్నారు. మొత్తం రూ.59లక్షల30వేల విలువ గల సరుకును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్ రావు, సూపరింటెండెంట్‌లు కిరణ్‌నాయక్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, 8మంది సీఐలు, 16 మంది ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



తొర్రూరులో మాట్లాడుతున్న వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు

24 మందిపై కేసులు నమోదు

దంతాలపల్లి : ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు తొర్రూరు డివిజన్ పరిధిలో విస్తృత దాడులు నిర్వహించామని వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు పరిధిలోని దుబ్బతండా, తానియాతండా, తుల్యతండా, సోమారపు కుంట, ఆగపేట, రేఖ్యతండా, దుబ్బతండా, తూర్పు తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి 24 మందిపై కేసులు నమోదు చేశామన్నారు. 140లీటర్ల బెల్లం పానకం, 5 క్వింటాళ్ల నల్లబెల్లం స్వాధీనం, ఒక వేయి లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశామన్నారు. ఈ దాడుల్లో తొర్రూరు ఎక్సైజ్ సీఐ, పాలకుర్తి, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

మోదీని విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదు

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 24: ప్రధాని నరేంద్రమోదీని విమర్శించే స్థాయి సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మడికొండ సభలో పరిపక్వత లేని భాషతో మాట్లాడాడని మండిపడ్డారు. మోసాల పునాదులపై రేవంత్ సీఎం అయ్యాడని విమర్శించారు. ఆరు గ్యారంటీలు అమలుచేయలేని చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ పార్టీ వరంగల్‌ను అభివృద్ధి చేసింది మోదీ అనే విషయం మరువద్దన్నారు. ఎంఐఎం పార్టీకి తలొగ్గి బీజేపీపై విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మతం పేరుతో మైనారిటీల ఓట్లడిగే పార్టీ కాంగ్రెస్ అనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి చెప్పే అబద్ధాలు విని మరో సారి మోసపోవడానికి వరంగల్ ప్రజలు సిద్ధంగా లేరన్నారు. జైలు, బెయిల్ మీద బతుకుతున్న పార్టీ కాం గ్రెస్ అని ఎద్దేవా చేశారు. కనీస అవగాహన లేని వ్యక్తి ముఖ్యమంత్రి కావ డం తెలంగాణ ప్రజల దురదృష్టమన్నారు.

కోలాహలంగా రాష్ట్రస్థాయి
హ్యాండ్‌బాల్ టాలెంట్ హంట్



మాట్లాడుతున్న కేయూ వీసీ తాటికొండ రమేశ్

వరంగల్ స్పోర్ట్స్, ఏప్రిల్ 24: తెలంగాణ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలోని (జేఎన్ఎస్) హ్యాండ్‌బాల్ కోర్టులో బుధవారం రాష్ట్రస్థాయి టాలెంట్‌హంట్ హ్యాండ్‌బాల్ పోటీలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కేయూ వైస్‌చాన్స్‌లర్ తాటికొండ రమేశ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాపోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయిలో రాణించి జిల్లా ఖ్యాతిని నిలపాలన్నారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్ మాట్లాడుతూ.. అండర్ -15 బాలుర విభాగంలో నిర్వహిస్తున్న పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారని వెల్లడించారు. ఈ క్రీడాపోటీలు మూడురోజులపాటు లీగ్ కమ్ నాకౌంట్ పద్ధతిన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో హనుమకొండ డీవైఎస్‌వో అశోక్‌కుమార్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బైరబోయిన కైలాష్‌యాదవ్, ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు తోట శ్యామ్, సదానందం, ప్రవీణ్, ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి కేయూ ఎంఈడీ సెమిస్టర్ పరీక్షలు

కేయూ క్యాంపస్, ఏప్రిల్ 24: కాకతీయ యూనివర్సిటీ రెగ్యులర్ ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఏప్రిల్ 30 నుంచి నిర్వహిస్తున్నట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ శ్రీ రామోజు నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ చాడ రాధికారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 30, మే 2, 4, 6వ తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు పరీక్షలు జరుగుతాయని స్పష్టం చేశారు. రెగ్యులర్, ఇంప్రూమెంట్, ఎక్స్ అభ్యర్థులందరూ పరీక్షలకు హాజరుకావాలని పేర్కొన్నారు. కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో పరీక్షల కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇతర వివరాలకు కేయూ వెబ్‌సైట్‌లో చూడాలని కోరారు.



మడికొండలోని జన జాతర సభలో ప్రసంగిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



వరంగల్‌కు వన్నె తెస్తా..

● అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి ● వరంగల్‌పై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
● కాంగ్రెస్ జనజాతర సభకు భారీగా జనం హాజరు

హనుమకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): అన్ని రంగాల్లో సర్వతోముఖంగా అభివృద్ధి చేయడం ద్వారా వరంగల్‌కు వన్నె తెస్తానని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ తరహాలో వరంగల్‌ను అంతర్జాతీయ నగరంగా.. రెండో రాజధానిగా తీర్చుదిద్దుతానని ప్రకటించారు. పదేళ్లుగా అపరిష్కృతంగా ప్రాజెక్టులన్నిటినీ సత్వరం పూర్తిచేస్తానని వాగ్దానం చేశారు. బుధవారం వరంగల్ లోకసభ నియోజకవర్గం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మడికొండలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభలో పాల్గొన్న ఆయన వరంగల్‌పై వరాల జల్లు కురిపించారు. వరంగల్ ఒక విశిష్టమైన నగరమని, చారిత్రకంగా సుప్రసిద్ధమన్నారు. వరంగల్ అనగానే దేశానికి తలమానికంగా నిలిచిన పీవీ, ప్రజాకవి కాళోజీ, తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్, కాకతీయుల రాజులు గుర్తుకు వస్తారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పదకొండు అసెంబ్లీ స్థానాల్లో విజయం కట్టబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన వరంగల్‌కు ఎంత చేసినా తక్కువేనన్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచిన వరంగల్ ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు సీనియర్ నేత కడియం శ్రీహరి అనుభవాన్ని ఉపయోగించుకొని పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తానని అన్నారు. ఇప్పటికే ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న వరంగల్‌లో ఐటీ పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానన్నారు. వరంగల్ నుంచి రామగుండం వరకు భారీ ఇండస్ట్రియల్ కారిడార్‌ను తీసుకువస్తానని కూడా సీఎం హామీ ఇచ్చారు. పత్తి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న వరంగల్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో టెక్స్‌టైల్ పరిశ్రమల స్థాపనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో వరంగల్ నగరం ఎలాంటి అభివృద్ధికి నోచుకోక మురికి కూపంలా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఏ చిన్న వర్షం వచ్చినా సముద్రంలా మారుతున్న ఈ నగరంలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని అన్నారు. నగర ప్రజలను సుదీర్ఘకాలంగా వేదిస్తున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, రవాణాపరంగా అభివృద్ధి చేయడానికి హైదరాబాద్ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఔటర్‌రింగ్ రోడ్డును అభివృద్ధి చేస్తానన్నారు. కేసీఆర్ అసంబద్ధ పాలన వల్ల వరంగల్‌లో చెత్త సమస్య పెనుభూతంగా మారిందని, దీని శాశ్వత పరిష్కారానికి చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తికి ఒక ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని రేవంత్‌రెడ్డి చెప్పారు. పురపాలన శాఖ తన వద్దే ఉన్నందువల్ల వరంగల్ మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. అభివృద్ధిపరంగా కాకతీయ విశ్వవిద్యాలయం పూర్తిగా వెనుబడి పోయిందని విచారం వ్యక్తం చేశారు. కేయూ పరిపాలనను గాడిలో పెట్టేందుకు త్వరలో కొత్త వీసీని నియమించనున్నట్టు తెలిపారు. విశ్వవిద్యాలయంలో విద్యాప్రమాణాలను పెంచేందుకు అధ్యాపక ఖాళీలను వెంటనే భర్తీ చేయనున్నట్టు ప్రకటించారు. విద్యాశాఖ కూడా ప్రస్తుతం తన దగ్గరే ఉన్నందువల్ల విద్యావేత్తలు, మేధావులతో చర్చి కేయూ అభివృద్ధికి చర్యలు తీసుకుంటానన్నారు. వైద్య రంగంలో కూడా వరంగల్ వెనుబడిందని, ప్రభుత్వ ఆస్పత్రులు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయానని సీఎం అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రాంతానికే మెడికల్ హబ్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.

సీతక్క, సురేఖలను గెలిపించడంవల్ల వారు మంత్రులయ్యారని, అలాగే వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపిస్తే పార్లమెంట్‌లో రాణిస్తుందని, వరంగల్ సమస్యలను లేవెత్తడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని సీఎం అన్నారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అనకొండ అని అభివర్ణించారు. ఆయనను గెలిపిస్తే మరిన్ని భూములు కబ్జాకు గురవుతాయని హెచ్చరించారు. కనిపించిన భూములను కబ్జా చేసి ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లడగడానికి మళ్లీ మీముందుకు వస్తున్న అరూరి రమేష్‌ను బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. భూములు మింగే రమేష్ కావాలా? ప్రజాసేవే పరమావధిగా భావించే డాక్టర్ కడియం కావ్యా కావాలా? మీరే ఆలోచించుకోండి అన్నారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. కడియం శ్రీహరి తనంత తానుగా కాంగ్రెస్‌లోకి రాలేదని, రాజకీయంగా ఆయనకున్న అపార అనుభవం, నిజాయితీ, నిబద్ధతను చూసి, ఆయన ఉంటే పార్టీ గౌరవం పెరుగుతందని భావించి కాంగ్రెస్‌లో చేర్చుకునే ప్రతిపాదన చేశామని అన్నారు.

ఈ సందర్భంగా మోదీ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏనుగులు తినేవారు ఒకరైతే.. పీనుగులను తినేవారు మరొకరని, వీరిద్దరు తోడుదొంగలని విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు బుద్ధి చెప్పినట్టే ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సభకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ కోదండరాం, వరంగల్ లోక్‌సభ ఇన్‌చార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ, యశస్వినిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్‌రెడ్డితో పాటు గ్రంథాలయ సంస్థ రాష్ట్ర ఛైర్మన్ డాక్టరు రియాజ్, వక్ఫ్‌బోర్డు రాష్ట్ర ఛైర్మన్ అజ్మతుల్లాహుస్సేనీ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కూచన రవళి, బత్తిని శ్రీనివాస్, ఈవీ శ్రీనివాస్, బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మోజెస్ ఆనంద్ తదితర కాంగ్రెస్ నాయకలు పాల్గొన్నారు.

అటు విమర్శలు.. ఇటు వరాలు..

● ఆకట్టుకున్న సీఎం ప్రసంగం
● హర్షధ్వానాలతో ఘన స్వాగతం
● జనజాతరకు భారీగా జనం
● కిటకిటలాడిన సభా ప్రాంగణం
● పోలీసులు భారీ బందోబస్తు

హనుమకొండ, ఏప్రిల్ 24 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన ప్రసంగం ద్వారా ఆద్యంతం జనాన్ని ఆకట్టుకున్నారు. అటు మోదీ, కేసీఆర్‌లపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతూనే ఇటు ఓటర్లను ఆకట్టుకునే రీతిలో వరంగల్ సర్వతోముఖాభివృద్ధికి వరాల జల్లులు కురిపించారు. రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్నంత సేపు జనం హర్షధ్వానాలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్‌లపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నప్పుడు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. రైతుల రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను రేవంత్‌రెడ్డి తిప్పికొడుతూ రామప్ప, సమ్మక్క సారలమ్మ, వేయిస్తంభాలగుడి సాక్షిగా తుఫానులు వచ్చినా, భూమిబద్దలైనా పంద్రాగస్టు లోపల రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి తీరుతా అని ప్రకటించినప్పుడు జనం పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. మోదీ మత రాజకీయాలకు పాల్పడుతున్నాడని తీవ్రస్థాయిలో విరుచుకుపడుతూ.. దేవుడు గుడిలో ఉండాలి. భక్తి గుండెల్లో ఉండాలని అన్నప్పుడు కూడా జనం హర్షామోదాలు తెలిపారు. మోదీ, కేసీఆర్‌లకు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని, ఆ తీర్పు వరంగల్ నుంచే మొదలు కావాలని రేవంత్ రెడ్డి అన్నప్పుడు కూడా ప్రజలు కేరింతలు కొట్టారు.

సీఎం తన ప్రసంగాన్ని ప్రధానంగా అభివృద్ధి పరంగా వరంగల్ వెనుకబడిపోవడంపై కేంద్రీకరించారు. అంతకుముందు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రస్తావించిన వరంగల్ సమస్యలను ప్రధానంగా ఉంటంకించారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వాగ్దానం చేయడం ద్వారా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కడియం శ్రీహరిని ఆకాశానికి ఎత్తుకున్నారు. ఆయన కాంగ్రెస్‌లో చేరడాన్ని సమర్థించారు. వరంగల్ లోక్‌సభ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను సభకు పరిచయడం ద్వారా కూడా ఆమె



వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. అంతకు ముందు మంత్రులు సీతక్క, సురేఖ ప్రసంగాలు కూడా ఆకట్టుకున్నాయి. సీతక్క ప్రసంగిస్తున్నప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. ఎన్నికల ప్రచారసభలో వామపక్ష పార్టీల నేతలను కూడా భాగస్వాములను చేశారు. వారిచేత కూడా మాట్లాడించారు. మడికొండలో జాతీయ రహదారిని అనుకొని ఉన్న స్థలంలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నికల ప్రచార సభ జనజాతరకు జనం భారీగా హాజరయ్యారు. వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి పలువాహనాల్లో ప్రజలు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చారు. పార్టీపతాకాలను ధరించిన వాహనాలు సభ వైపు బారులు తీరి వెళ్లడం కనిపించింది.

సభ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఉండేందుకు నాలుగుచోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ సభ ముగియగానే జనాన్ని తీసుకువచ్చిన వాహనాలన్నీ ఒక్కసారి కదలడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. మండుతున్న ఎండలను సైతం లెక్క చేయక తరలివచ్చిన జనానికి ఇబ్బంది కలుగకుండా సభా ప్రాంగణం అంతా టెంట్లు వేశారు. లోపల కూలర్లను ఏర్పాటు చేశారు. సభా వేదికను విశాలంగా ఏర్పాటు చేశారు. వెనుక భారీ డిజిటల్ స్ర్కీన్‌ను అమర్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించిన సమాచారాన్ని, కాంగ్రెస్ అగ్ర నేతల చిత్రాలను దీనిపై ప్రదర్శించారు. సభా వేదికను అందంగా తీర్చిదిద్దారు. సభకు మంత్రులు, శాసనసభ్యులు, రాష్ట్ర, జిల్లా నాయకులందరూ హాజరయ్యారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సభకు హాజరైన జనానికి మంచినీటిని సరఫరా చేశారు. మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు సభా ప్రాంగణంలోని కుర్చీలు ఖాళీగా కనిపించినా ఆ తర్వాత పెద్ద ఎత్తున తరలిరావడంతో పూర్తిగా నిండిపోయింది. సభ సాయంత్రం 4గంటలకు ప్రారంభం కావలసి ఉండగా గంట ఆలస్యంగా మొదలైంది. సీఎం రేవం



త్ రెడ్డి సభా ప్రాంగణానికి సాయంత్రం 5.17 గంటలకు చేరుకున్నారు. సుమారు 30 నిమిషాలు మాట్లాడారు. సీఎం సభావేదికపై చేరుకొని అటూ ఇటు తిరుగుతూ చేతి ఊపడం ద్వారా ప్రజలకు అభివాదం చేశారు. అభ్యర్థి కడియం కావ్య చేతిని పైకెత్తి ప్రజలకు పరిచయడం చేశారు. ఓ కాంగ్రెస్ వీరాభిమాని తోట పవన్ రక్తంతో చిత్రించిన సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను అందచేశారు.

మడికొండలోని జన జాతర సభకు హాజరైన జనం



ఎవరు ఏమన్నారంటే..

హనుమకొండ సిటీ, ఏప్రిల్ 24 : వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మడికొండ శివారులో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొన్న జాన జాతరసభలో మంత్రులు, ఎమ్మెల్యేలు బీఆర్ఎస్, బీజేపీపై విమర్శనాస్త్రాలు సంధించారు. పదేళ్లలో దొంగల పాలన, దోపిడీ పాలన జరిగిందని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్ యువతకు ఉద్యోగాల పేరిట ఆశలు కల్పించి వంచించాయని ధ్వజమెత్తారు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా బీజేపీ, బీఆర్ఎస్ అంతర్గత ఒప్పందాలతోనే బరిలోకి దిగాయన్నారు. మరోసారి రెండు పార్టీలు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. మోదీ మళ్లీ ప్రధానమంత్రి అయితే దేశానికే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించిన సభలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర కాంగ్రెస్ నేతల ప్రసంగాలు వారి మాటల్లోనే..

మోదీ మళ్లీ వస్తే శవాలపై జీఎస్‌టీ విధిస్తాడు..

మంత్రి సీతక్క



బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే మోదీ శవాలపై కూడా జీఎస్‌టీ విధిస్తారు. జీఎస్‌టీ పేరుతో సామాన్యులపై భారం మోపాడు. దోచిన ధనాన్ని అంతా తన స్నేహితులైన కార్పొరేట్ బడా బాబులకు దోచి పెడుతున్నాడు. రిజర్వేషన్లు రద్దు చేస్తా అని బాహాటంగానే చెబుతున్నాడు. కాంగ్రెస్ హయాంలో రూ.500 ఉన్న గ్యాస్ ధర రూ.1200లకు బీజేపీ పెంచింది. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ దోపిడీ ప్రభుత్వాలే. కేంద్రంలో ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం రానుంది.

వారిని ఊచలు లెక్కపెట్టించాలి

మంత్రి కొండా సురేఖ



మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా ధర్మారెడ్డి ప్రజా సొమ్మును దోచుకుతిన్నారు. వరంగల్ నగరంలో ఎక్కడచూసినా వీరి అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. రైతుల భూములను లాగేసుకున్నారు. వీరి అవినీతిని వెలికితీసి ఊచలు లెక్క పెట్టించాలి. వరంగల్ తూర్పులో 60వేల నిరుపేద ముస్లింలున్నారు. వీరిని ఆదుకోవాలి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి, అదే విధంగా యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు మంజూరు చేయాలి. లోక్‌సభ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపిస్తాం.

బీఆర్ఎస్ నామరూపాలు ఉండవు

మంత్రి శ్రీధర్‌బాబు



ఐదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నామరూపాలు కూడా రాష్ట్రంలో ఉండవు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఓడించినా ఇంకా ఆ పార్టీకి బుద్ధి రాలేదు. మాజీ మంత్రి హరీశ్‌రావు సవాళ్లు విసురుతున్నారు. నాలుగేళ్ల పాలనలోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీల అమలు జరిగింది. బీజేపీ యువతను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తోంది. మోదీ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాడు.

వరంగల్ జిల్లా విభజనను వ్యతిరేకించా..

ఎమ్మెల్యే కడియం శ్రీహరి



వరంగల్ జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలుగా చేశారు. ఆ సమయంలోనే నేను వ్యతిరేకించా. సీఎంగా ఉన్న కేసీఆర్ నా మాటను పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలో వరంగల్ నగరం హైదరాబాద్ తరువాత అభివృద్ధిలో దూసుకుపోతుందనే సంపూర్ణ విశ్వాసం ఉంది. యువతకు రేవంత్‌రెడ్డి స్ఫూర్తి.

కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదు..

ఎమ్మెల్సీ కోదండరామ్



అధికారం పోయినా ఇంకా కేసీఆర్‌కు బుద్ధి రాలేదు. తెలంగాణ నా వల్లే వచ్చిందంటూ ఇప్పటికీ మాట్లాడుతున్నాడు. ఎందరో పోరాటవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ వచ్చింది. మోదీ, కేసీఆర్ ఆలోచనలు ప్రజలను దోచుకుతినడమే. మోదీ మరోసారి అధికారంలోకి వస్తే దేశానికే ప్రమాదకరం. నియంతృత్వం మరింతగా పెట్రేగిపోతుంది.

అసెంబ్లీలో చెల్లని రూపాయి ఇప్పుడు చెల్లుతుందా?

వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



మాజీ ఎమ్మెల్యే, బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేశ్ చెల్లని రూపాయి. అసెంబ్లీలో ఓడిన రమేశ్‌ను బీజేపీ చేరదీసి కడిగి ప్రజల ముందు తీసుకొచ్చింది. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో చెల్లని రూపాయి లోక్‌సభ ఎన్నికల్లో చెల్లుతుందా?.

నగరాన్ని సీఎం దత్తత తీసుకోవాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



వరంగల్ నగరాన్ని బీఆర్ఎస్ పాలకులు అందిన కాడికి దోచుకతిన్నారు. నాలాలను కూడా వదలకుండా ఆక్రమించారు. సెంట్రల్ జైలును కూడా తొలగించారు. చారిత్రక నగరాన్ని ముక్కలు చేశారు. నగరాభివృద్ధి కుంటుపడింది. మాస్టర్‌ప్లాన్ లేదు. అండర్ గ్రౌండ్ లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగరాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలి. నాలుగు నెలల కాలంలోనే సీఎం రేవంత్‌రెడ్డి ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం రూ.100 కోట్లు మంజూరు చేశారు. నాలా పనులతో పాటు కాళోజీ కళాక్షేత్రం, భద్రకాళి మాఢ వీధుల నిర్మాణం పనులు చకచకా సాగుతున్నాయి.

వరంగల్ అభివృద్ధి కోసం గళమెత్తుతా..

కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య




ఎంపీగా తనను గెలిపిస్తే వరంగల్ నగరాభివృద్ధి కోసం పార్లమెంట్‌లో గళమెత్తుతా. ఇండస్ట్రియల్ కారిడార్, కోచ్ ఫ్యాక్టరీ, ఐటీ, ఎడ్యుకేషన్ హబ్ తదితర అభివృద్ధి కోసం పోరాడుతా.

నామినేషన్ కౌంటర్

ఆరో రోజు (24-4-2024)

దాఖలైన మొత్తం నామినేషన్లు	
వరంగల్	మహ-బాద్
40	31

వరంగల్ (ఎస్సీ)	: కడియం కావ్య (కాంగ్రెస్),
	అరూరి రమేశ్ (బీజేపీ),
	మారపల్లి సుధీర్‌కుమార్ (2సెట్లు బీఆర్ఎస్)
	స్వతంత్రులు : చిలువేరు ప్రతాప్,
	కొయ్యాడ నరేశ్, పి.అచ్యూత్,
	తాటికాయల సతీష్, బొల్లం విజయ్‌కుమార్
మహబూబాబాద్(ఎస్టీ)	: పోరిక బలరాం నాయక్ (కాంగ్రెస్),
	గుగులోత్ శేఖర్‌నాయక్ (2 సెట్లు- బీఎస్పీ),
	బానోత్ లింగన్న (బ్లూ ఇండియా పార్టీ),
	స్వతంత్రులు : పాయం సింగరాజు, సోయం కన్నరాజు, జరుపుల లింగ్యా, జాటోత్ చక్రవర్తి, సుడే వెంకటేశ్వర్లు(2సెట్లు), షైపతి అరుణ్ కుమార్, బానోత్ లింగ్యా నాయక్



నేటితో ఆఖరు..

● నామినేషన్ల దాఖలుకు ముగియనున్న గడువు
● రేపటి నుంచి పరిశీలన ● ఇప్పటి వరకు 52 నామినేషన్ల దాఖలు



వరంగల్ కలెక్టరేట్‌లో వరంగల్ లోక్‌సభ రిటర్నింగ్ అధికారి ప్రావీణ్యకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, స్వతంత్ర అభ్యర్థి బొల్లం విజయ్‌కుమార్

వరంగల్ కలెక్టరేట్ / మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24: లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల దాఖలు పర్వం గురువారంతో ముగియనుంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన ఈ నెల 18న ప్రారంభమైన ఈ ప్రక్రియ గురువారం ముగియనుంది. ఈ క్రమంలో ఇప్పటికే ప్రధాన పార్టీలతో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు తమ నామపత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. సెలవు రోజులు మినహా బుధవారం వరకు ఆరురోజుల్లో వరంగల్ పార్లమెంట్ స్థానానికి మొత్తం 45మంది అభ్యర్థులు 52సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 20మంది అభ్యర్థులు 31సెట్ల నామినేషన్లను అందజేశారు. ఇక గురువారం ఈ ప్రక్రియ ముగియనుండటంతో 26, 27, 28 తేదీల్లో పరిశీలన ప్రక్రియ ఉంటుంది. అనంతరం 29న నామినేషన్ల ఉపసంహరణ జరగనుండగా ఆ తర్వాత గుర్తుల కేటాయింపు జరుగుతుంది. ఈ ప్రక్రియలో ఆరోరోజైన బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు మొత్తం 33నామినేషన్లు దాఖలయ్యాయి.





మహబూబాబాద్‌లో రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్‌కు నామినేషన్ అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్, స్వతంత్ర అభ్యర్థి సింగరాజు

ఆరో రోజు ఇలా...

వరంగల్‌కు బుధవారం 21నామినేషన్లు రాగా.. వరంగల్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య నామినేషన్ పత్రాలను స్వీకరించారు. బీజేపీ నుంచి అరూరి రమేశ్, కొండేటి శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ తరపున కడియం కావ్య, బీఎస్పీ అభ్యర్థిగా కల్పన, ధర్మ సమాజ్ పార్టీ నుంచి మేకల సుమన్, స్వతంత్ర అభ్యర్థులుగా చిలువేరు ప్రతాప్ రెండు సెట్లు, కొయ్యడ నరేశ్, పి.అచ్యుత్, తాటికాయల సతీష్, బొల్లం విజయ్‌కుమార్, గాదెపాక అనిల్‌కుమార్, మంద నరేశ్, బొచ్చు రాజు, చిలుముల్ల సుజాత, జన్ను ప్రమీల, బుంగ జ్యోతిరమణ, పుట్ట వినోద్‌కుమార్, పెండ్యాల దేవరాజ్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మారపల్లి సుధీర్‌కుమార్ తరుపున నయీమొద్దీన్ ఒక సెట్, ఇండ్ల నాగేశ్వరరావు మరో సెట్ నామినేషన్ దాఖలు చేశారు.

మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి 12 నామినేషన్లు రాగా.. మహబూబాబాద్ కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు. స్వతంత్ర అభ్యర్థులుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాకకు చెందిన పాయం సింగరాజు, పాల్వంచ మండలం గంగదేవి కుంటకు చెందిన సోయం కన్నరాజు, వరంగల్ జిల్లా ఖానాపురం మండలం చిలుకమ్మనగర్ తండాకు చెందిన జరుపుల లింగ్యా, బీఎస్పీ నుంచి మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం చింతతండాకు చెందిన గుగులోతు శేఖర్‌నాయక్ రెండు సెట్లు నామినేషన్లు వేశారు. స్వతంత్ర అభ్యర్థిగా జిల్లాలోని కురవి మండలం తాట్యతండాకు చెందిన జాటోతు చక్రవర్తి, గోండువాన దండకారణ్య పార్టీ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విపసింగారానికి చెందిన సుడే వెంకటేశ్వర్లు (రెండుసెట్‌లు), బ్లూ ఇండియా పార్టీ నుంచి మరిపెడ మండలం లావ్యతండాకు చెందిన బానోత్ లింగన్న నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, స్వతంత్ర అభ్యర్థులు షైపతి అరుణ్‌కుమార్, బానోత్ లింగ్యానాయక్ రెండోసెట్ నామినేషన్ వేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెద్దవంగర, ఏప్రిల్ 24 : బైకు అదుపుతప్పి రోడ్డు వెంట ఉన్న గుంతలో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కొరిపెల్లి గ్రామశివారులో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. హెడ్‌కానిస్టేబుల్ రాజారామ్ సమా చారం ప్రకారం. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామ శివారు జీకే తండాకు చెందిన గుగులోతు రాధిక (40) తన ఆరేళ్ల కొడుకు మధు, తనఅన్న కుమారులైన భూక్య యాకేష్, బాలకృష్ణ ఒకే బైక్‌పై తల్లి భూక్య సుగుణమ్మ ఊరైన జనగామ జిల్లా కొడకండ్ల మండలం హక్యతండాకు వెళ్తున్నారు. ఈ క్రమంలో బైకు అదుపు తప్పి కొరిపెల్లి శివారులోని రహదారి వెంట ఉన్న గుంతలో పడిపోయింది. దీంతో రాధిక, మధు, బాలకృష్ణకు తీవ్రగాయాలు కావడం తో చికిత్స నిమిత్తం తొర్రూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తర లించారు. అక్కడ చికిత్స పొందుతూ గుగులోతు రాధిక మృతి చెందింది. మృతురాలి తల్లి భూక్య సుగుణమ్మ ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ..

● ఒకరికి తీవ్ర గాయాలు

రెండు ద్విచక్రవాహనలు ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దవంగర మండలకేంద్రంలోని పోలీసుస్టేషన్ సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల సమచారం ప్రకారం. పెద్దవంగరకు చెందిన ఎడవెల్లి అశోక్‌రెడ్డి తన ద్విచక్రవాహనంపై పనుల నిమిత్తం తొర్రూరు వైపు వెళ్తుండగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం జలాల్‌పురానికి చెందిన రాజు వెంకన్న తన కొడుకుతో కలిసి ద్విచక్రవాహంపై తొర్రూరు నుంచి స్వగ్రామమైన జలాల్‌పురం వెళ్తుతున్న క్రమంలో రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో అశోక్ రెడ్డికి తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఇంటర్ ఫలితాల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ



మహబూబాబాద్‌లోని గౌతమి విద్యార్థులు ఎన్.వర్షిణి, ఎస్.శివకల్యాణి, ఎమ్డీ. ఇమ్రాన్‌ఖాన్



మానుకోట వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థినులు వల్లాల అనూష, డి.దీపిక , అజ్మీర ప్రియాంక



సమైక్య కళాశాల విద్యార్థులు వద్ది సాహిత్య, భూక్య సిద్దు, గాడిపెల్లి నితీష్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : ఇంటర్మీడియట్ ఫలి తాల్లో జిల్లాకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో సత్ఫలితాలు సాధించారు. మహబూ బాబాద్ జిల్లా కేంద్రంలోని వికాస్ జూనియర్ కళాశాల విద్యా ర్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఇంటర్ ద్వితీయసం వత్సరం ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) విభాగంలోవల్లాల అనూష 932/1000 మార్కులు సాధించగా, దేవాసోత్ దీపిక 910, ఎంఎల్‌టీలో అజ్మీరా ప్రియాంక 908, బైపీసీలో కాసబోయిన స్రవంతి 869, ఎంపీసీలో ధరంసోత్ అనిల్ 818, సీఈసీలో గునిగంటి శశికుమార్ 759 మార్కులు సాధించినట్లు చెప్పా రు.ప్రథమ సంవత్సరం సీఈసీలో మహ్మద్ అంజుమ్ 470/ 500, ఎంపీసీలో మీర్జానదీర్ అఫ్రా 356/470, బైపీసీలో పునీత్ 303/440, ఎంఎల్‌టీలో ధర్మపురి మంజులత 446/500, ఎంపీ హెచ్‌డబ్ల్యూ (ఎఫ్)లోపూజారి శ్రీజ, 432/500, ఈటీలో భూక్య వీరన్న 375/500 మార్కులు సాధించిటన్లు చెప్పారు. సదరు విద్యార్థులను కళాశాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.వీరయ్య, నీలం వెంకన్న, రాజు, వీరన్న, సారం గం, యాకన్న పాల్గొన్నారు.

● సమైక్య జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్స రం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ కమటం రమేష్ తెలిపారు. ఎంపీసీ విభాగంలో వద్ది సాహిత్య 936/1000, బైపీసీలో భూక్య సిద్దు 927, సీఈసీలో గాడిపెల్లి నితీష్ 932 మార్కులు సాధించినట్లు చెప్పారు. సదరు విద్యా ర్థులను కళాశాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరె క్టర్ ఎన్.ఉమాకర్, అధ్యాపకులు వి.నాగరాజు, పి.సంపత్‌కు మార్, కుమారస్వామి, జి.రాజు పాల్గొన్నారు.

● గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, డైరెక్టర్ తక్కెళ్లపల్లి సంధ్యారాణి, ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో బి.నాగలత 957/1000, ఈశ్వర్‌పూరి 948, ఎంపీసీలో పవన్‌కుమార్ 939, సంతోష్ 939, జ్ఞానేశ్వర్ 936, మనోజ్‌కు మార్ 928, ధరణి 913, సోమ కౌశిక్ 910 మార్కులు సాధిం చారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎన్.వర్షిణి 465/470 మార్కులతోరాష్ట్రస్థాయి మూడోర్యాంకును సాధించినట్లు చెప్పా రు. ఎస్.శివకల్యాణి 455, ఎమ్డీ, ఇమ్రాన్ 449, రాహుల్ 438, రూపశ్రీ 430, బి.గణేష్ 423, బి.విగన్ 420, బైపీసీలో యాశిక 423/440 సాధించినట్లు తెలిపారు.

● ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ద్వితీయ సంవ త్సరం బైపీసీ విభాగంలో రుద్రసానియా 956/1000, ఎంపీహె చ్‌డబ్ల్యూలో బి.లయ 934, జె.ప్రవళిక 914, ఆఫీస్ అసిస్టెంట్ షిప్ (ఓఏ) విభాగంలో యమునా 892 మార్కులు సాధిం చారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో తాటిఅశ్విత 418/440, ఎంపీసీలో డి.సౌజన్య 413/470, సీఈసీలో బి.పల్లవి 456/500, ఎంపీహెచ్‌డబ్ల్యూలో బి.సంధ్య 483/500, ఓఏలో ఆర్.అనిత 475/500 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పి.సదానందం తెలిపారు.

● టీఎస్ మోడల్ స్కూల్ అండ్ కళాశాల ఇంటర్ ద్వితీ య సంవత్సరం బైపీసీలో కె.వెన్నెల 973/1000, ఎంపీసీలో ఎన్.భవానీ 967, సీఈసీలో ఈ.సరిత 937, ప్రథమ సంవ త్సరం సీఈసీలో ఈ.సాయిదుర్గెష్ 467/500, జి.మానస 415, పి. లావణ్య 400, బైపీసీలో కె.మహేశ్వరీ 407/440, కె.కావ్య 400, ఎంపీసీలో బి.సిద్ధార్థ 374/470 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ డి.అమరావతి తెలిపారు.

సత్తాచాటిన గురుకులం విద్యార్థులు

● తొర్రూరు : ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సోషల్ వెల్ఫేర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.జయశ్రీ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్‌లో 71 మంది విద్యార్థులకు గాను 65 మంది ప్రతిభ కనపర్చి 91.5 శాతం ఉత్తీర్ణత సాధిం చారని, ప్రథమ సంవత్సరంలో 77 మందికి గాను 65 మంది ప్రతిభ కనబర్చి 84.4 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్.భారతి 969/ 1000, బైపీసీలో జె.సరస్వతి 944/1000, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టి.శ్రావణి 466/470, బైపీసీలో సి.హెచ్. అపర్ణ 421/440 మార్కులు సాధించారని, కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని, ప్రభుత్వం కార్పొ రేట్‌కు దీటుగా సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తుందని తెలిపారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థు లందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

● డోర్నకల్ : ఇంటర్ ఫలితాల్లో చిల్కోడు మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు. ప్రథమ ఎంపీసీ విభాగంలో కె.శశిధర్ 470/453 మార్కులు, నవ్య 470/447, స్పందన 470/421 మార్కులు సాధించారు. బైపీ సీలో వి.స్రవంతి 440/381, బి.నవ్య 440/372, బి.ఇందు 440/ 372 మార్కులు సాధించారు. సీఈసీలో బి.అశ్విని 500/321, బి.రమేష్ 500/316 ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎన్. సిద్దార్థ 1000/962, బి.రజనిక 1000/951, బి.మహేష్ 1000/ 936, బైపీసీలో కె.నవ్య 1000/897, ఎల్.రాధిక 1000/888, జి.తిరుమల 1000/855 మార్కులు సాధించారు. సీఈసీలో బి.సంధ్య 1000/882, ఎస్.సుష్మిత 1000/751, బి.సంధ్య 1000/734 మార్కులు సాధించారు. అత్యుత్తమ మార్కులతో పాటు ఇంటర్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ కృష్ణబాను, ఉపాధ్యాయులు అభినందించారు.

రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయం

● ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



గౌరారంలో మాట్లాడుత్నున్న కోరం కనకయ్య

బయ్యారం, ఏప్రిల్ 24 : పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అత్యధిక సీట్లు సాధించటంతో పాటు రాహుల్‌గాంధీ ప్రధాని కావడంఖాయమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జోస్యం చెప్పారు. ఉమ్మడి గౌరారం, ఉప్పలపాడు పంచాయతీ లలో బుధవారం ఆయన పర్యటించి, పార్లమెంట్ ఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు కంచుకోటగా మారిన మహబూబా బాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో పోరిక బలరాంనాయక్ విజయం నల్లేరుపై నడకేనన్నారు. ప్రతీ కార్యకర్త సమిష్టిగా చేసి బలరాంనాయక్ విజయానికి కృషి చేయాలని పిలుపని చ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రవినాయక్, వీరారెడ్డి, వెంకపతి, నిర్మలారెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన కుటుంబాలకు ఆర్థిక సాయం

గార్ల : సత్యనారాయణపురం సమీపంలో ఇటీవల ఆటో ప్రమాదంలో మృతి చెందిన దబ్బెట బుచ్చిరాములు, ప్రమా దంలో గాయపడిన బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే కన కయ్య ఆర్థిక సాయంతో పాటు బియ్యాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాగుతూ ప్రమాదంలో మృతి చెం దిన బుచ్చి రాములుకు, గాయపడిన ఆరుగురుకి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోస కల్పించారు. గార్ల పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాలోత్ సురేష్‌నాయక్, భూక్యా నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

'మనువాద బీజేపీని వ్యతిరేకించండి'

నెహ్రూసెంటర్, ఏప్రిల్ 24 : మనువాద రాజకీయ పార్టీ బీజేపీని ప్రజలు,ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించాలని ఎమ్మార్పీఎస్ -టీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్ర ఎల్లయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కేటీ ఆర్, జగ్జీవన్‌రాం కాలనీల్లో బుధవారం నిర్వహించిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ మాదిగలకు ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి రెండుసార్లు అధికా రంలోకి వచ్చిందని, మూడోసారి మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. మాదిగలు ఇప్పటికైన మెల్కోవాలని కోరారు. ఈ సమావేశంలో కుక్కల సుధ, సీహెచ్.రాధ, సాంబయ్య, ఎల్లయ్య, బాలకృష్ణ, దేవి, ఉపేందర్, చింటూ, పులి శ్రీను, సందీప్, విజయలక్ష్మి, రజిత, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి

● ఎంసీపీఐ (యూ) జిల్లా కార్యదర్శి వెంకన్న

గూడూరు, ఏప్రిల్ 24 : కమ్యూనిస్టులు ఐక్యంగా సమర శీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎంసీపీఐ(యూ) మహ బూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచె వెంకన్న అన్నారు. గూడూరు మండల కేంద్రంలో బుధవారం ఆపార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గుండగాని సత్తయ్య అధ్యక్షతన నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్ల మెంట్ ఎన్నికల్లో ప్రజావ్యతిరేక నియంతృత్వ, కార్పొరేట్, మ తతత్వ శక్తులకు వ్యతిరేకంగా, బహుజనులకు అనుకూ లంగా ప్రజా ఉద్యమాలు చేపట్టే వామపక్ష పార్టీల అభ్యర్థు లను గెలిపించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నల్గొండ, వరంగల్, చేవేళ్ల స్థానాల్లో ఎంసీపీఐ (యూ) పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, కటకం బుచ్చిరామయ్య, బందెల వీరస్వామి, అర కాల స్వామి, తాడెం నర్సయ్య పాల్గొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించాలి : ఇఫ్టూ



మాట్లాడుతున్న ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షురాలు అనూరాధ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : రాష్ట్ర వ్యాప్తంగా మే 1 నిర్వహించే మేడే వేడుకలను వాడవాడల్లో ఘనంగా నిర్వహించుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనూరాధ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం శివారు అనంతారం ఎఫ్‌సీఐ గోదాంలో బుధవారం హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చికాగో నగరంలో మార్కెట్ వద్ద కార్మికులు శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు కాల్పులు జరపడంతో అనేకమంది కార్మికులు మృతి చెందారని, మరికొంత మంది తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నారు. దానికి చిహ్నంగా కార్మికులకు నివాళ్లర్పించేందుకు మేడేను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జె.సీతారామయ్య, విశ్వనాథం, శివ్వారపు శ్రీధర్, నాగరాజు, దశరథం, వెంకన్న, రమేష్, సత్యం పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : సీడీపీవో

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండవచ్చని మానుకోట ఐసీడీఎస్ సీడీపీవో రాజ్యలక్ష్మి అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఇందిరానగర్ సెక్టార్‌లోని జగన్‌కాలనీ, ధర్మన్నకాలనీ, యాదవనగర్ అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో రాజ్యలక్ష్మి మాట్లాడుతూ...అంగన్‌వాడీకేంద్రాల్లో 3 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్యాబుద్దులు నేర్పుతున్నట్లు చెప్పారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటల ద్వారా విద్యను బోధిస్తున్నట్లు



అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న సీడీపీవో రాజ్యలక్ష్మి

తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో విజయలక్ష్మి, సూపర్‌వైజర్ దైద ఉషారాణి, అంగన్‌వాడీ టీచర్లు అండాలు, సౌమ్యశ్రీ, ఎమ్డీ, మహమూదా, పి.వరలక్ష్మి, సీహెచ్.సరిత, కె. మరియ పాల్గొన్నారు.

అధిక లోడుతో వెళ్తున్న లారీలు

● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అసోసియేషన్

కేసముద్రం, ఏప్రిల్24 : కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో వ్యాపారులు ఖరీదులు చేసిన సరుకులను తరలించే లారీలు అధిక లోడింగ్ చేసుకొని వెళుతున్నాయని కేసముద్రం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లి అశోక్ బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 టైర్ల లారీలో 25టన్నుల వరకే లోడింగ్ చేయాల్సి ఉండగా 45 టన్నుల సరుకుల లోడింగ్‌తో రవాణా చేస్తున్నారని ఆరోపించారు. రవాణాశాఖ నిబంధనలను పాటి స్తున్న తమ లారీలను అద్దెకు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఇతర ప్రాంతాల్లో లారీలను కిరాయికి తీసుకోవడంతో తాము ఉపాధి కోల్పోతున్నామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న లారీలపై చర్యలు తీసు కొని తమకు ఉపాధి కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట అసోసియేషన్ సభ్యులు గుగులోత్ వీరన్న, బానోత్ మాన్‌సింగ్ పాల్గొన్నారు.

దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం

● ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్



ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరుతున్న పలువురు నాయకులు

కురవి, ఏప్రిల్24 : దేశంలో బీజేపీ ప్రభుత్వంపై భ్రమలు తొలిగిపోయాయని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. రాజోలులో బీఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యక ర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సంద ర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. మహ బూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌కు 3 లక్షల మెజార్టీ తీసుకురావాల న్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉపసర్పంచ్ అంబటి అనూషవిష్ణు, అత్తునూరి నాగన్న, బొడ్డు ఉపేందర్, రాగం భద్రయ్య, బస్సబోయిన వెంకన్న, బస్వ కొమురయ్య, అబ్బయ్య, వెంకట్‌రెడ్డి, మక్కల ఎల్లయ్య, మేకల గంగాధర్‌తో సహా 70 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్ల మెంట్ అభ్యర్థి బలరాంనాయక్, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, కాలం రవీందర్‌రెడ్డి, బాదావత్ రాముునాయక్, మారగాని వీరభద్రం, బత్తుల శ్రీనివాస్, గొల్లపల్లి రజినీకాం త్,కుర్మ దామోదర్, కొక్కు వెంకటేష్, హరీష్ పాల్గొన్నారు.

సీతారాముల విగ్రహా ప్రతిష్ఠ

తట్టుపల్లిలో శ్రీసీతారాముల విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమానికి వివిధ గ్రామా ల్లోని బంధుమిత్రులు తరలిరావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రభుత్వవిప్‌జాటోతు రాంచంద్రునా యక్ ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. కొర్ని రవీందర్‌రెడ్డి, నూకల వేణుగోపాల్‌రెడ్డి, అంబటి వీరభద్రం, బాలగాని శ్రీను, బాదావత్ రాముునాయక్, డీవై.గిరి, సీని యర్ జర్నలిస్టు దొంతు రమేష్ పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకులు డీఎస్.రవిచంద్ర పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట గుగు లోతు రవి, మట్ట సైదులు, పోతుగంటి వెంకన్న, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

● పోలంపల్లి తండాలో ముత్యాలమ్మ విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమంలో ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించారు.

● డోర్నకల్ : తోడేళ్లగూడెం, హన్మాతండాలలో జరిగిన బొడ్రాయి, గ్రామదేవతల ప్రతిష్ఠాపన వేడుకలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ పాల్గొ న్నారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు వేడుకలకు ఆయన హాజరై, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో నాయకులు తాళ్లూరి గంగాధర్, మాద శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, తాళ్లూరి హనుమ, భూక్య శ్రీని వాస్, శంకర్, వెంకన్న ఉన్నారు.

లక్ష్యంతో చదివితే భవిష్యత్ బంగారుమయం

● డోలి సత్యనారాయణ

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 24 : విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని విద్యనభ్యసిస్తే భవిష్యత్ బంగారుమయమ వుతుం దని నలంద డిగ్రీకళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్య నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాల సీనియర్ విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవిద్యార్థి దశ ఎంతో ముఖ్యమైందని, గడిచిన సమయం తిరిగిరాదని, లక్ష్యసాధన కోసం శ్రమించి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల కలలను నిజం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ వై.కృష్ణప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థులు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అనంతరం సినీ హాస్యనటుడు రాజమౌళి తన ప్రసంగం, కళాప్రదర్శనలో హాస్యాన్ని పండించారు. అత్యుత్తమ మార్కు లు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యా ర్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కె.నాగేందర్‌రావు, మైస నాగయ్య, కేటీ. శంకర్, కృష్ణారావు, ప్రసాద్, రమేష్, ఉప్పలయ్య ఉప్పలయ్య, ముత్తయ్య, నరేష్‌శేఖర్, శ్రీపాల్‌రెడ్డి, రవి, రేణుక పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డోలి సత్యనారాయణ

సబ్ సెంటర్‌లో రికార్డుల తనిఖీ

దంతాలపల్లి, ఏప్రిల్ 24 : ప్రాథమి ఆరోగ్య కేంద్రం పరిధి లోని పెద్దముప్పారం సబ్ సెంటర్‌ను బుధవారం సీహెచ్‌వో బోడా బాలాజీనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన గర్భిణులు, రోజువారిగా వచ్చే రోగుల వివ రాలు, బాలింతలు, ఇతరులకు సకాలంలో ఇచ్చే వైద్య సేవ లపై ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండలో ప్రజలు తిరగవద్దని చెప్పాలన్నారు. వడదెబ్బకు గురైన వారికి వెంటనే తీసుకునే చర్యలపై వివరించారు. ఎండలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్‌లు సత్తి, చలపతి పాల్గొన్నారు.

బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థిగా సుజాత

నెహ్రూసెంటర్, ఏప్రిల్ 24 : మహబూబాబాద్ పార్లమెంట్ బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా నల్గొండ జిల్లా నాంపల్లి మండలకేంద్రానికి చెందిన కోనేటి సుజాతను ఎంపిక చేసినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మానుకోట పార్లమెంటరీ ఇంచార్జ్ దార్ల శివరాజ్ తెలిపారు. ఆమెకు బుధవారం హైదరాబాద్‌లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ బీఫాంను అందజేశారు. ఈ సందర్భంగా దార్ల శివ రాజ్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బీఎస్పీ గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాల న్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో సుజాత నామినేషన్ దాఖలు చేయనున్నట్లు శివరాజ్ తెలిపారు.

వీఎస్ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మృతి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 24 : అనారోగ్యంతో మహబూబాబాద్ మండలం వీఎస్.లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పర్కాల వెంకన్న (55) మృతి చెం దారు. స్థానికులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. వీఎస్.లక్ష్మీ పురానికి చెందిన పర్కాల వెంకన్న గత కొద్దినెలల క్రితం అనారోగ్యానికి గురయ్యాడు. మూడ్రోజుల క్రితం వెంకన్న ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మెరు గైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ.. బుధవారం మృతి చెందాడు. వెంకన్న 2019-2024 ఫిబ్రవరి వరకు వీఎస్.లక్ష్మీపురం గ్రామసర్పంచ్‌గా పనిచేశారు. మృతుడు వెంకన్నకు భార్య విజయ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వీఎస్.లక్ష్మీపురంకు వెళ్లి వెంకన్న మృతదేహం వద్ద నివాళ్లర్పించారు. ఆపై కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట తేళ్ల శ్రీనివాస్, లూనావత్ అశోక్‌నాయక్, ఎల్తి మల్లయ్య, సాయిలు, ఈశ్వర్, సుధాకర్, నరేష్, శ్రీను ఉన్నారు.

కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడి పరామర్శ

కేసముద్రం, ఏప్రిల్ 24 : తాళ్లపూసపల్లిలో సమ్మెట వెంకన్నగౌడ్ తల్లి పూలమ్మ ఇటీవలె గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని బుధ వారం కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు రమణ పరామర్శిం చారు. గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్, కేజీకేఎస్ జిల్లా అధ్య క్షుడు యమగాని వెంకన్న, నరేటి సత్తయ్య, కొమురయ్య, గొర్రె వెంకన్న, మొగు లగాని సుధాకర్, తీగల శ్రీను, రాజేందర్, సురేందర్, వంశీ, శ్రవణ్ ఉన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ట్రాలీగూడ్స్

గూడూరు, ఏప్రిల్ 24 : గూడూరు-మహబూబాబా ద్ జాతీయ రహదారి గం డితండా సమీపంలో ఆర్టీసీ బస్సును ట్రాలీ గూడ్స్ వాహనం బుధవారం ఢీకొ ట్టింది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మహబూబాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వరంగల్‌కు వెళ్తుండగా ఎదు రుగా వస్తున్న గూడ్స్ వాహన ట్రాలీ బస్సును ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాలీ గూడ్స్ డ్రైవర్‌కు స్వల్పగాయాలు కాగా, బస్సుకు ముందు భాగం ధ్వంసమైంది. మహబూబాబాద్ డిపో మేనేజర్ ఆదేశానుసారం పోలీస్‌స్టేషన్‌లో ట్రాలీ గూడ్స్ వాహన డ్రైవర్‌పై ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ట్రాలీ గూడ్స్

బస్సు, గ్రానైట్ లారీ ఢీ..

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

మరిపెడ, ఏప్రిల్24 : ఆర్టీసీ బస్సు, ఓ గ్రానైట్ లారీ బుధవారం మరిపెడ బస్టాండ్ సెంటర్లో ఎదురె దురుగా ఢీకొన్నాయి. తృటి లో ప్రమాదం తప్పింది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం. హన్మకొండ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు మరిపెడ బస్టాండ్ నుంచి ఖమ్మం వెళ్లటకు బయటకు వస్తున్న క్రమంలో వరంగల్ వైపు నుంచి ఖమ్మం వెళుతున్న గ్రానైట్ లారీ స్వల్పంగా ఢీకొంది. ప్రత్యేక్ష సాక్షులు ఈ ప్రమాద ఘటనతో వణికిపోయారు. ఎవ్వరికి ఏలాంటి ప్రమాదం చోటుచేసుకో కపోవడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. జరిగిన ఘటనతో ఆందోళ నకు గురయ్యారు. డ్రైవర్ సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ బస్సు నడుపుతున్నట్లు ప్రయాణికులు ఆ డ్రైవర్‌ను ఛీవాట్లు పెట్టారు. గ్రానైట్ లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో పెనుప్రమాదం నుంచి అంతా బతికి బయటపడ్డారు.



బస్టాండ్ సెంటర్లో ఢీకొన్న గ్రానైట్ లారీ, బస్సు

ప్రమాదకరంగా రోడ్డు మధ్యలో గొయ్యి

● రైల్వేస్టేషన్ సమీపంలో ధ్వంసమైన కల్వర్టు

కేసముద్రం, ఏప్రిల్ 23 : కేసముద్రం రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో కల్వర్టు మధ్య భాగంలో పగిలిపోయి ప్రమాదభరితంగా మారింది. నాలుగేళ్ల క్రితం సీసీతో మురికినీరు వెళ్లేందుకు ఈ కల్వర్టును నిర్మించగా, ఇటీవలె వాహనాల రాకపోకలతో కల్వర్టుకు చిన్న రంధ్రం ఏర్పడింది. అది కాస్తాక్రమంగా పెరు గుతూ భారీగా గొయ్యిలాగా మారింది. రాత్రి వేళలో వాహనదారులెవరైనా వస్తే దగ్గరకు వచ్చే వరకు ఈ గొయ్యి కనిపించే అవకాశం లేదు. ఈ మార్గం గుండా కేసముద్రం, అమినాపురం, కొత్తూరు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగి స్తుంటారు. అంతేకాకుండా రైల్వేట్రాక్‌కు ఒకవైపునున్న మండలంలోని కేస ముద్రం విలేజి, కోరుకొండపల్లి, కోమటిపల్లి, ఇనుగుర్తి, కల్వల, నారాయణపురం ప్రాంతాలకు చెందిన ప్రజలు రైల్వేస్టేషన్ రెండో ఫ్లాట్‌ఫాంకు ఇదే మార్గం గుండా వెళుతుంటారు. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే ప్రాంతంలో కల్వర్టు ధ్వంసమై ప్రమాదభరితంగా మారడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం చోటు చేసుకోకముందే వెంటనే అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



కేసముద్రం రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపై కల్వర్టు మధ్యలో ఏర్పడిన గొయ్యి

మేడే కరపత్రాల ఆవిష్కరణ



మేడే కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

తొర్రూరు, ఏప్రిల్ 24 : కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న మేడే కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు కార్మికులు సిద్ధం కావాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో 138 మే డే కరపత్రాన్ని ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కష్టపడి సాధిం చుకున్న 8 గంటల పనిని 12 గంటలుగా మార్చి, కార్మికుల హక్కులను కాలరా సిన మోదీ ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 76 కనీస వేతనాల జీవో. సవరించి గెజిట్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సమరశీల పోరాటాలకై సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకులు సంపత్, ప్రసాద్, వెంకన్న, లచ్చయ్య, సాయిలు, మల్లయ్య, మధు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదు

గూడూరు, ఏప్రిల్ 24 : వ్యాక్సినేషన్ పట్ల నిర్లక్ష్యం తగదని మహబూబా బాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అంబరీష అన్నారు. అయోధ్యపురం పీహెచ్ సీ పరిధిలోని మచ్చిమిట్ట, భూపతిపేట సబ్‌సెంటర్లలో బుధవారం వ్యాక్సినేషన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాక్సినేషన్ పట్ల పిల్లల తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దన్నారు. అనంతరం వ్యాక్సినేషన్ యొక్క ఆవిష్కృతాన్ని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, శ్రీనివాస్, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.